ప్రజాశక్తి

శుక్రవారం 12 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

బయ్యర్లు రాక..అమ్ముడుపోక..

- పత్తి కొనుగోలు కేంద్రం వెలవెల..?
- గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

మార్కెట్ కమిటీ కార్యాలయం

ప్రజాశక్తి-మార్కాపురం

రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమవుతోంది. ఇటీవల ప్రారంభించిన పత్తి కొనుగోలు కేంద్రం అందుకు నిదర్శనంగా చెప్పొచ్చు. ప్రభుత్వపరంగా గిట్టుబాటు ధర లభించక.. దిగుబడులు నిల్వ చేయలేక దళారులు అడిగిన ధరకు విక్రయించడం రైతన్నల వంతైంది.

మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రతి ఏటా 'కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' (సిసిఐ) కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేది. ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరతో బయ్యర్లు కొనుగోలు చేయడం జరుగుతుండేది. మార్కాపురం డివిజన్‌లో పత్తి పంట మార్కాపురం మండలంతో పాటు పెద్దారవీడు మండలంలో అధికంగా సాగుబడిలో ఉంటుంది. ఈ ఏడాది కూడా ఈ రెండు మండలాల్లో ఆరు వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. మిగిలిన మండలాల్లో పత్తి పంట అరకొరగా సాగు చేస్తున్నారు. పత్తి దిగుబడులు రావడం మే నెల నుంచి మొదలవుతుంది. ఇక్కడి మార్కెట్ యార్డులో సిసిఐ ద్వారా జూన్ లేదా జులై మాసాల్లో పత్తి కొనుగోలు ప్రారంభిస్తారు. ఈ ఏడాది మాత్రం పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభంలో జాప్యం జరిగింది. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గత నవంబర్ 17వ తేదీన ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా.. బయ్యర్లు ఇటువైపు కన్నెత్తి కూడా చూడలేదు. కూటమి ప్రభుత్వం కూడా బయ్యర్లను రప్పించడంలో చొరవ చూపలేదు. కొనుగోలు కేంద్రంలో పత్తి ఒక క్వింటా కూడా అమ్మలేకపోవడం సిగ్గుచేటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం క్వింటా పత్తి ధర రూ.8,110 కొనుగోలు చేస్తున్నామని ప్రకటనలు జారీ చేసింది. ఇక్కడి పత్తి రైతులకు ఆ ధర మచ్చుకైనా ▶ 3లో

అడ్డగోలుగా అక్రమ లేఅవుట్లు

- రియల్ మాయగాళ్లతో అధికారులు చేతులు కలిపారంటూ ఆరోపణలు
- సర్కారు ఆదాయానికి గండి
- జాతీయరహదారి కేంద్రంగా చేసుకొని
- గతంలో పంచాయతీ అధికారులు పెట్టిన బోర్డులు మాయం

అనుమతులు లేని వెంచర్లో వేసిన విద్యుత్ లైన్లు

ప్రజాశక్తి-చీరాల

వైసిపి ప్రభుత్వ పాలనలో అక్రమంగా లేఔట్లు వేసి అడ్డగోలు దోపిడీకి పాల్పడిన కొందరు రియల్టర్లు కూటమి ప్రభుత్వంలోనూ చక్రం తిప్పుతున్నారు.. ఒకవైపు సర్కారు ఆదాయానికి రూ.కోట్లల్లో గండి కొడుతూ మరో వైపు లేఔట్లలో ప్రజాప్రయోజనాలకు కేటాయించాల్సిన స్థలాలను అమ్మేసి సొమ్ము చేసుకుంటున్నారు. దొంగ సర్వే నెంబర్‌లతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ.. కాలువలు సైతం పూడ్చి వేసి ల్యాండ్ కన్వర్షన్ కూడా చేసుకోకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తూ.. ప్లాట్ల కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ నియమ నిబంధనలతో తమకు ఎలాంటి సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. రియల్ మాయలు, అక్రమాలపై కొరడా ఝులిపించాల్సిన అధికారులు కాసులకు అమ్ముడుపోయి అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారు.

చీరాల నియోజకవర్గంలోని తీరప్రాంతా లైన వాడరేవు, రామాపురం, సిఈసి కళాశాల రహదారిలో మరియు పాపాయిపాలెం, అక్కాయిపాలెం, చల్లారెడ్డిపాలెం, రామాపురం, తోటవారిపాలెం, బుర్లవారిపాలెం, జాండ్రపేట పలు ప్రాంతాల్లో రియల్ వ్యాపారులు జోరుగా వ్యాపారం చేస్తున్నారు. చీరాల ప్రాంతంలో పర్యాటక రంగంగానే కాక జాతీయ రహదారుల నిర్మాణంతో అభివద్ధి చెందడంతో ఒక్కసారిగా భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగడంతో పాటు చీరాల ప్రాంతం అభివద్ధి చెందటం అందరికీ సంతోషదాయకమే. ఈ నేపథ్యంలో రియల్ వ్యాపారులు నిబంధనల మేరకు నడుచుకుంటే మంచిదే. కానీ కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే వారిని టార్గెట్‌గా చేసుకొని.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్లాట్‌లు రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పి.. రూ.లక్షల్లో డబ్బులు తీసుకొని.. ప్లాట్ అందించలేదని, తనను నానా ఇబ్బందులు పెట్టినట్లు బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్న ఓ వ్యక్తి చెప్పారు. ప్లాట్ కొనుగోలు చేసి.. బ్యాంక్ లోన్ కోసం వెళితే రుణం ఇవ్వటానికి ▶ 3లో

అంగన్‌వాడీల నుంచి అక్రమ వసూళ్లు..

- వర్కర్ల ద్వారా మామూళ్ల పర్వం
- బిల్లుల్లో 5 శాతం నుంచి 20 శాతం వరకు పర్సెంటేజీల అమలు..

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒక వైపు చాలీచాలని జీతాలు - మరోవైపు అధికారుల వేధింపులతో కలత చెందుతున్న అంగన్వాడీలపై మామూళ్ల వసూలు కార్యకర్తలను ఆందోళనకు గురిచేస్తోంది. కాగా ఇటీవల జిల్లాలోని పలు ప్రాజెక్టుల్లో కార్యకర్తల నుంచి మామూళ్ల వసూలు పర్వానికి తెరలేపారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల్లో మామూళ్ల పర్వం కొనసాగుతున్నట్లు తెలిసింది. కాగా ఒంగోలు ప్రాజెక్టు పరిధిలోని 10 సెక్టార్లలో, మద్దిపాడు, బేస్తవారిపేట ప్రాజెక్టుల్లో అధికారులు తమ అనుకూలంగా ఉండే వర్కర్ల ద్వారా ఈ వసూళ్లకు తెరలేపినట్లు ఆరోపణలున్నాయి. మరో వైపు సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్న చురుకైన కార్యకర్తలను టార్గెట్ చేసి అధికారులు వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు కో కొల్లలుగా ఉన్నాయి.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అద్దె ప్రాతిపదికన నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు సంబందించిన మూడు నెలలు అద్దెకు సంబంధించి కార్పొరేషన్ పరిధిలోని సెంటర్లకు రూ.6 వేల చొప్పున, రూరల్ కేంద్రాల్లో రూ.2 వేల చొప్పున రూ.6 వేలు అంగన్వాడీలకు చెల్లించింది. మంజూరు చేసిన అద్దెలో నెలకు రూ.వెయ్యి చొప్పున రూ.3 వేలు ఆయా కేంద్రాల కార్యకర్తల నుంచి వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఒంగోలు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అధికారి, సూపర్ వైజర్లు, సెక్టార్ లీడర్స్ ద్వారా ఈ ప్రక్రియకు తెరలేపినట్లు తెలిసింది. ఇక్కడ ఒకరిద్దరు తప్ప మిగతా వారంతా మామూళ్లు సమర్పించినట్లు సమాచారం. కాగా ప్రతి సెంటర్ నుంచి నెలకు రూ.500 చొప్పున నెల మామూలు చెల్లించాలని జిల్లా స్థాయి అధికారి హుకుం జారీ చేసినట్లు ఆరోపణలున్నాయి. కాగా ఈ ప్రాజెక్టు పరిధిలో ఒక సూపర్‌వైజర్ గతంలో మామూళ్ల వసూళ్లలో దిట్ట అనే విమర్శలున్నాయి. గతంలో ఈమె రెండు సెక్టార్ల నుంచి రూ.2.50 లక్షల చొప్పున రూ.5 లక్షలు వసూలు చేసిన వైనంపై ప్రాజెక్టు డైరెక్టర్‌కు ఫిర్యాదులు కూడా అందాయి. ఆమెపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల తన వైఖరి మార్చుకోకుండా వసూలు పర్వం కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలో నాలుగు మండలాల్లోని అద్దె ప్రాతిపదికన నడిచే కేంద్రాలకు సంబంధించిన అద్దెలో నెలకు రూ.800 చొప్పున వసూలు చేసినట్లు తెలిసింది. నెల మామూళ్లు రూ.500తో పాటు బిల్లుల్లో 20 శాతం చెల్లించాలని నిబంధనలు విధించినట్లు సమాచారం. బేస్తవారిపేట ప్రాజెక్టు లోని అన్ని సెక్టర్లలో యథేచ్ఛగా మామూళ్లు చెల్లిస్తున్నట్లు తెలిసింది. కొండపి ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కేంద్రాల బిల్లుల్లో 5 శాతం నుంచి 10 శాతం మామూళ్లు చెల్లించే ప్రక్రియ అమలవుతుంది. జిల్లాలో అన్ని ప్రాజెక్టుల్లో పర్సెంటేజీ ఇచ్చే ఆనవాయితీ కొనసాగడం గమనార్హం.

మామూళ్లు చెల్లించడానికి ▶ 3లో

డిఇఒగా రేణుక బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా డిఇఒగా సివి.రేణుక గురువారం బాధ్యతలు చేపట్టారు. డిఇఒగా భాద్యతలు చేపట్టిన అనంతరం ఆమె కలెక్టర్ పి.రాజా బాబును, జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాల కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి.. పూల మొక్క అందజేశారు. రేణుక గతంలో విశాఖపట్నం, ఎన్‌టిఆర్, జిల్లాల్లో డిఇఒగా పనిచేశారు. గుంటూరు జిల్లా డిఇఒగా చేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు చేపట్టిన రేణుకకు అసిస్టెంట్ డైరెక్టర్లు బత్తుల శ్రీనివాసరెడ్డి, పీవీడీ వరప్రసాద్, డిప్యూటీ డిఇఒ చంద్రమౌళేశ్వరావు, డిసిఇబి సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు, ఎంఇఒ టి.కిషోర్‌బాబు, జిల్లాకు చెందిన పలువురు ఎంఇఒలు, సూపరింటెండెంట్ ఇ.ఆదిలక్ష్మి, ఎంవి రమణయ్య శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్ రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిసిన డిఇఒ రేణుక

బాపట్ల డిఇఒగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా విద్యాశాఖ అధికారిగా డి.శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి బాపట్ల జిల్లాకు బదిలీపై వచ్చిన డి.శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ని కలసి మొక్కను అందజేశారు. అనంతరం డీఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు.

కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న డిఇఒ శ్రీనివాసరావు

'స్పందన'కు అబ్దుల్ కలాం బెస్ట్ స్కూల్ అవార్డు

ప్రజాశక్తి-రాచర్ల

రాచర్ల స్పందన విద్యాసంస్థ వరుసగా మూడో ఏడాది అబ్దుల్ కలాం బెస్ట్ స్కూల్ అవార్డు కైవసం చేసుకుంది. గురువారం హైదరాబాద్ హైటెక్స్‌లో బ్రెయిన్‌ఫీడ్ సంస్థ నిర్వహించిన ఎడ్యుటెక్ సదస్సులో స్పందన విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర విద్య అందించడంలో స్పందన విద్యాసంస్థలు అవలంబిస్తున్న విద్యా ప్రమాణాల పట్ల చూపుతున్న అంకితభావానికి ఈ అవార్డు ప్రతిఫలమని భావిస్తున్నామని అన్నారు. విద్యార్థుల విద్యాప్రమాణాల్లో నిరంతరం మార్గనిర్దేశం చేస్తూ వారిని ముందుకు నడిపిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులకు ఈ అవార్డును అంకితం చేస్తున్నానని సంస్థపై విశ్వాసంతో సహకరిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బందికి సుధీర్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

తక్కెళ్లపాడులో ఫాగింగ్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పి తక్కెళ్లపాడు గ్రామంలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ముమ్మరంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామమంతా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ డెవలప్మెంట్ ఆఫీసర్ కె ఈశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పి సుజాత, ఏఎన్ఎం శ్రీలత, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE AT :: SANGAREDDY

I.A.NO. 1479 OF 2024
IN
O.S.NO. 268 OF 2022

Between:
Tummareddygari Latha @ Hanumannolla Latha @ Aruna
...Petitioner / Plaintiff
AND
Hanmannolla Hemalatha & others.
... Respondents / Defendants

To
Bogineni Chinna Ramaiah S/o. Narayana, Aged about 52 years, Occ: Business, R/o. H.No.133-3, Puretipalle (V), Gudur Mandal, Prakasham Dist., **(R/D-7)**

NOTICE

Whereas Petitioners / Plaintiffs filed a petition against you and other Respondents / Defendants. The case is Posted on **31-12-2025** for your appearance before the said court on the said date at **10.30** a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //

K. KRISHNA RAO,
CH. RAJ KUMAR,
Advocates,
Sangareddy.Cell : 9849138580

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 69/2014
O.S.No. 18/1996

గోనుగుంట గోపాలకృష్ణమూర్తి - DHR
Vs
ఉప్పాల జ్వాలా నరశింహం (డైడ్)
మరియు వగైరాలు - JDRs

టు,
11. షేక్.షబ్బరున్నీసా, భర్త లేట్ **నజీర్ బాషా,** బదుల్లావారి వీధి, 4వ వార్డు, కనిగిరి, ప్రకాశం జిల్లా.
12. షేక్.సందాని, తండ్రి లేట్ **నజీర్ బాషా,** బుడల్లావారి వీధి, 4వ వార్డు, కనిగిరి, ప్రకాశం జిల్లా.
13. షేక్.ఇమ్రాన్, తండ్రి లేట్ **నజీర్ బాషా,** కరీమ్ దమ్ బిరియాని, జవహార్ హాస్పిటల్ ఎదురు, హాస్పిటల్, చీమకుర్తి టౌన్, ప్రకాశం జిల్లా.
14. షేక్.అహ్మతున్నీసా బేగమ్, తండ్రి **అబ్దుల్ రహీమ్,** బదుల్లావారి వీధి, 4వ వార్డు, కనిగిరి, ప్రకాశం జిల్లా.
15. షేక్.భాను, భర్త **రషీద్,** దొరువు బజార్, కనిగిరి టౌన్, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన DHR మీ మీద సదరు E.P. అమౌంట్ వసూలు నిమిత్తం పై నెంబరు E.P. ని దాఖలు చేసినందున సదరు పిటీషనరు పరిహారం కోసం మీ అభ్యంతరములు ఏమైనా ఉన్నయెడల మీరు స్వయంగా గాని, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గాని సదరు పిటీషను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే.18-12-2025 దికి** వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేది యందు మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై పిటీషనును తీర్మానించెదరు.

వాయిదా : 18-12-2025

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి. గోపాలకృష్ణమూర్తి
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది
కందుకూరు.

నోటీసు

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No:101/2021

కొర్రపాటి అంజమ్మ ... వాది
Vs
కొర్రపాటి వెంకటప్రసాదు ... ప్రతివాది

To
కొర్రపాటి వెంకటప్రసాదు, **S/o.** వెంకట రామయ్య, **R/o.** కొర్రపాటివారిపాలెం గ్రామం & పోస్ట్, తాళ్ళూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు వాది నీపై దావా పరిహారం కోరి దావా దాఖలు చేసి ఉన్నాడు. కావున నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యడల **తేది. 19-12-2025 ఉదయం గం॥10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేని యడల నీకు పరోక్షమున తీర్మానం చేయబడును.

వాయిదా తేది : 19-12-2025

ఇట్లు:
వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, B.L.,
అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్: 9440109385

దరిశి
తేది : 11-12-2025

మహరాజ శ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

S.O.P.No. 109/2025.

Between;
1) Shaik Esub S/o late Kareem R/o Door no.7-228, Near Brahmmamgari Temple, Narnevari Veedhi, Peda Bazaar, Inkollu village.
2) Shaik Shahina w/o late KaleshaVali near Old Masque, Bapatla town, Bapatla District.
3) Shaik MastanVali S/o late KaleshaVali Jamedarpeta, Bapatia Town, Bapatla.
4) Shaik Abdul Rahman S/o late KaleshaVali Jamedarpeta, Bapatla town, Bapatla.
5) Plaintiff is Shaik Malim w/o Syed Sardar Painters Colony, Bapatla town, Bapatla District.
6) Plaintiff is Shaik Kousar w/o Shaik Salavuddin Near New Masque, Ward no.8, Saradapuri Colony. Bapatia town, Bapatla District.

..Petitioners

V/s

1) Shaik Abdul Rajak S/o late Kareem Jamedarpeta, Near Old Mosque, 8th Ward, Bapatla town, Bapatla District.
2) Shaik Dilshad w/o Karimullah Door no. 10-15,Nandimullayapalem, Chandolu, Pitlavanipalem Mandal, Bapatia town.
3) Shaik Abdul Khadar s/o Abdul Rajak Door no.2-2-44/A, Jamedarpeta, Near Old Mosque,8th Ward, Bapatla town, Bapatla District. 4)Superintendent of Post Offices, Tenali Division, having Office at Tenali Town, Guntur District.
5) Post Master, Indian Post Office, Railpeta Branch, Having Office at Railpeta, Bapatla town, Bapatla District.
6) Post Master, Head Post Office, Bapatla, having Office at Near Clock Tower, Bapatla town.

..Respondent.

పై నెంబరు S.O.P No. 109/2025 న పిటిషనర్లు బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో Succession Certificate కోసం ఈపిటీషను దాఖలు చేసుకుని ఉన్నారు. శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసు పబ్లిష్ చేయమని ఆర్డరు వేసినారు.

కావున పైన చూయించిన పిటీషనర్లు మరియు రెస్పాండెంట్స్ కాకుండా ఇంకా ఎవరైనా వారసులు ఉన్న యెడల మీరు ది :30-12-2025వ తేదీన బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మీరు స్వయంగా గాని లేదా మీ తరఫు లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమును తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదాతేదీ:30-12-2025
ఇట్లు: **రామినేని వెంకటేశ్వర్లు,** B com,BL.
అడ్వకేట్ బాపట్ల.

INSOLVENCY NOTICE

In The Court of The Principal Civil Judge (Senior Division) at :Bapatla.
I.P.No. 17 of 2025.

Between:
Shaik Navab Rasool, son of Moulali, Muslim, R/oWB 3-159/125, Ward No. 22, Tyagaraya Nagar, Bapatla, Bapatla District ...Petitioner

V/s

R1) Shaik Gowshabi, W/o Shaik Moulali, R/o beside of Cheruvu Road, Kakumanu, Guntur District,
R2) Sayyad Anuradha, wife of not known, resident of Drivers Colony, beside of Elementary School, Bapatla, Bapatla District;
R3) Kakumanu Ravi Narendra alias Chinni, S/o not known, R/o Opposite of Current Office, Suryalanka Road, Immadisettivaripalem, Bapatla, Bapatla District;
R4) Balineni Punyavathi alias Poojitha, W/o not known, Dwakra Group member, R/ Suryalanka Road, Tyagaraya Nagar, Bapatla, Bapatla District;
R5) Mohammad Asmabhi, W/o not known, R/o Opposite of Jandachettu, Parchuru Road, Cherukuru, Prakasam District, Parchur;
R6) Vepuri Gopinadh, S/o Rama Rao, R/o Srungarapuram, Near Transformer, Bapatla, Bapatla District;
R7) Shaik Modukuru Basha, S/o Kunti Mastan, R/o Opposite of Viveka Foster School, Bapatla, Suryalanka Road, Bapatla, Bapatla District;
R8) Shaik Nazeema, D/o Shaik Kahdar Vali, R/o Drivers Colony, Near Aman Masjid, Bapatla, Bapatla District,
R9) Kaparapu Bharathi, W/o not known, R/o Opposite of Viveka Foster School, Near Bilal Masjid, Suryalanka Road, Bapatla, Bapatla District;
R10) Shaik Haseena Begum, D/o Mothersa, R/o Drivers Colony, Near Aman Masjid, Bapatla, Bapatla District,
R11) Yanadi Adiyya, S/o Not Known, R/o Sanjeev Gandhi Colony, Near Gayatri Apartment, Suryalanka Road, Bapatla, Bapatla District,
R12) Kusumanchi Narendra Kumar, S/o Not Known, R/o Bank Colony, Near Gayatri Apartment, Suryalanka Road, Bapatla, Bapatla District.
R13) Immadisetti Srinu alias Bottu Srinu, S/o Not Known, R/o Beside of Current Office, Suryalanka Road, Srinagar, Bapatla, Bapatla District;
R14) Fin Care Financial Bank, Chirala, Represented by its Branch Manager, No. 23/1/21/1/2, Santha Bazaar Street, Wood Nagar Colony, Chirala, Bapatla District.
R15) Official Receiver, Guntur, having his office in District Court Compound, Guntur, Guntur District. ...Respondents

ఈ నెంబరులో పిటీషనరు రెస్పాండెంట్స్ దగ్గర అప్పులు తీసుకొని బాకీలు తీర్చలేక దెబ్బతిని యున్నారు. బాకీలు చెల్లించలేక దివాలా పిటీషను దాఖలు చేసి యున్నారు.వాయిదా ది.29-12-2025 వ తేదీ అయి వున్నది. పిటీషనరుకు ఇంకా ఎవరైనా అప్పులు ఇచ్చిన యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు స్వయముగా గానీ లేదా ప్లీడరు ద్వారా గాని కోర్టుకు హాజరు అయి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోన వలయును. లేని యెడల పిటీషనరు కోరిన విధముగా తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదాతేదీ :29-12-2025

ఇట్లు
పిటిషనర్ తరఫు అడ్వకేటు,
V. SATYA PRASAD,
D.H. BENJI,
Y. RAMAKOTESWARA SARMA,
PARASA RAJESH
ADVOCATES. BAPATLA.
Cell: 9642810115.

CHANGE OF SUR NAME

I AVALA VARUNSAI (old name) S/o Srinivasarao resident of D.No.1-4-8, Ward-3, Bapatla, near Ramalayam Temple, VTC: Bapatla, District: Bapatla, AP, Pin code; 522101, I have changed my name as **AVULA VARUNSAI (New Name) S/o Sreenivasarao Hereafter my name is known as AVULA VARUNSAI (New Name) S/o Sreenivasarao.**

In the court of Principle Civil Judge (Senior Division) Bapatla
OS No. 12/2025

Between :-
Mandava Singaiah s/o late Ramulu r/o Kommuru Village Kakumanu Mandal, Guntur Dt.

And

1. Nalluri Sumathi w/o Venkata Subbarao r/o 1st line, Pandaripuram, Lawyerpeta, Ongole Town Prakasam Dt
2. Mandava Jyothi w/o late Hanumaiah
3. Mandava Sri Sai Charan S/o late Hanumaiah
4. Mandava Sri Sai Rishitha D/o late Hanumaiah Defendants 2 to 4 r/o JNTU Kukatpalli Hyderabad ..Defendants

పై నెంబర్ దావాను వాది, ప్రతివాదులైన మీ పై దావా ఆస్తులగురించి డెక్లరేషన్ పరిహారం కోరుచు దాఖలు చేసి యున్నారు. శ్రీ కోర్ట్ వారు ద్వారా అనేక పర్యాయాములు నోటీసులు పంపిననూ, మీరు తీసుకోనక కాలయాపన చేయుచున్న కారణంగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం ది.23-12-2025 న వాయిదా ఉన్నది. కాన మీరు ది. 23-12-2025 తేదీన బాపట్ల ప్రిసిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ లో స్వయంగా గాని లేదా మీ తరఫు లాయర్ గారి ద్వారా గానీ హాజరై అక్షేపణలు తెలుపుకోనగలరు, లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూల ముగా తెలియపర్చటమైనది.

"శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు "
వాయిదా :23-12-2025

ఇట్లు
రామినేని వెంకటేశ్వర్లు, బీకామ్.,బీయల్
అడ్వకేట్, బాపట్ల

మహారాజశ్రీ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ
Case No.FA No 469/2025

Between :-
గోపు పద్మజ ...వాది
Vs
నేరేళ్ళ వెంకట సత్యనారాయణ మరియు ఇతరులు

To,
1) శ్రీ బాలాజీ ప్రమోటర్స్ ప్రొప్రైటర్ కొత్త రమాదేవి W/o. శ్రీరామమూర్తి R/o. యమ్.జి.హెచ్ హౌసింగ్ కాలనీ డోర్ నెం 2-140, గాంధీనగర్, చీరాల, పిన్ నెంబర్: 523155
2) కొత్త రమాదేవి W/o. శ్రీరామమూర్తి 55 సం॥ హిందు, యమ్.జి. హెచ్ హౌసింగ్ కాలనీ డోర్ నెం 2-140, గాంధీనగర్, చీరాల. పిన్ 523155 ...ప్రతి వాదులు

పై తెలిపిన కేసులో మీకు అనేకపర్యాయములు కోర్టు వారు నోటీసులు పంపియున్న ను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తము ఆర్డర్‌ను 09-01-2026కు వాయిదా వేయడమైనది. కావున తేది: 09-01-2026న ఉదయం గం॥ 10.30 నిమిషాలకు మీరు స్వయంగా గాని మీ ఏజెంట్ ద్వారా గాని పై కోర్టుకు హాజరై సంజాయిషీ చెప్పుకొనవలసియున్నది లేనిచో కోర్టు వారు పై కేసును మీ పరోక్షమున తీర్మానిం చెదరని తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు,
చుండూరి ఉదయ,
అడ్వకేటు, విజయవాడ.

ఒంగోలు 8వ అదనపు (ఫ్యామిలీ)జిల్లా జడ్జి వారి కోర్టులో

ARBEP NO 534/2024
IN
AOP NO 241/2023

M/S. ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ లిమిటెడ్ చెన్నై, రిప్రజెంటెడ్ బై ఆథరైజ్డ్ పర్సన్ మరియు లీగల్ మేనేజర్ మిస్టర్ ఇర్షాద్ సయ్యద్
...DHR/వాది వర్సెస్
మారెడ్డి శ్రీనివాసుల రెడ్డి మరియు ఇతరులు
...JDRs / ప్రతివాదులు

TO
మారెడ్డి శ్రీనివాసులరెడ్డి, S/o. బ్రహ్మారెడ్డి, వయసు 37 సంవత్సరాలు, R/o. డోర్ నెం.1- 45, పిడతపూడి గ్రామం, పంచాయితీ కార్యాలయం దగ్గర సంతనూతలపాడు మండలం ప్రకాశం జిల్లా.

పై నెంబర్ E.P లో మీకు నోటీసులు జారీ కానందున కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ఉత్తర్వులు జారీ చేసినారు కనుక మీరు తేదీ 16.12.2025 న ఉదయం గం 10.30 నిమిషాలకు హాజరై మీ అభ్యంతరములు తెలపవలసినది లేనియెడల మీ పరోక్షంలో తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
S. విజయ కుమారి,
DHR / వాదులు తరపు న్యాయవాది,
ఒంగోలు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S 603/2024

షేక్ షాజియా బేగం ...వాది
యెదరి
షేక్ ఖాజా కుతుబుద్దీన్ ...ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
షేక్ ఖాజా కుతుబుద్దీన్ తండ్రి జమాల్ వలి, షర్మిల స్కూల్ దగ్గర, 2వ లైన్, తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద, బాలాజీ నగర్, కడప టౌన్, వైఎస్ఆర్ కడప జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 12-12-2025 తేదికి వాయిదా వేసి యున్నారు. కనుక తేదీ 12-12-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
దావా తేదీ: 12-12-2025

ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO 356/2025

పద్మాకర్ రెడ్డి .డి అలియాస్ దాదని పద్మాకర్ రెడ్డి ..వాది
వర్సస్
వెండిదండి దుర్గా ప్రసాద్ రెడ్డి ...ప్రతివాది

To:
ప్రతివాది చిరునామా
వెండిదండి దుర్గా ప్రసాద్ రెడ్డి తండ్రి రమణారెడ్డి, హిందూ, వయస్సు 39సం॥లు, ఎక్స్ ఆర్మీ, శాశ్వతచిరునామా సత్యవోలు గ్రామం, రాచర్ల మండలం.

ప్రస్తుత చిరునామా:
డోర్ నెం. 10-104-జి-11-ఎ, సాయిబాబా గుడి దగ్గర, మార్కాపురం టౌన్, మార్కాపురం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 19-12-2025న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 19-12-2025

ఇట్లు
శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
అడ్వకేట్, గిద్దలూరు,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.
సెల్ నెం. 9393442442.

అడ్డగోలుగా అక్రమ లేఅవుట్లు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ అనుమతులు లేవని చెప్పారని వాపోతున్నారు. ఇలా అనేక సమస్యలు అనుమతులు లేని ప్లాట్లు కొనుగోలు చెయ్యటం వల్ల వస్తున్నట్లు లబ్ధిదారులు చెప్తున్నారు. మరో పక్కన జాతీయరహదారి కేంద్రంగా చేసుకొని అక్కాయిపాలెం పంచాయతీ జాతీయరహదారిలో రాత్రి, పగలు తేడా లేకుండా వెంచర్ ఏర్పాటుకు అక్రమంగా టిప్పర్‌తో ఇసుకను పెద్దఎత్తున రవాణా చేస్తూ మరో వెంచర్‌ను ముస్తాబు చేస్తున్నారు. నియోజకవర్గంలోని జాతీయ రహదారిలో, తీరా ప్రాంతంలో ఎలాంటి ప్రభుత్వం అనుమతులు లేకుండా అక్రమంగా వెంచర్లు వేసి.. ప్రజలను మోసం చేస్తున్న రియల్ వ్యాపారులపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుంటారా..? లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తూ రియల్ వ్యాపారులను ప్రోత్సహిస్తారా..? వేచిచూడాలి.

పాటించాల్సిన నిబంధనలు..!

పొలం లేదా స్థలం కొనుగోలు చేసిన తర్వాత ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా పొలాన్ని, స్థలాన్ని కన్వర్షన్ చేసేందుకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజు చెల్లించాలి. వెంచర్లో రోడ్లతో పాటు, విద్యుత్ సౌకర్యం కూడా కల్పించాలి. వెంచర్ ప్లాన్‌ను పంచాయతీ ద్వారా అనుమతి పొందాలి. ప్రభుత్వ నిబంధనల మేరకు వెంచర్లో మౌళిక సదుపాయాలతో పాటు ఇతరత్రా అవసరాల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించి సంబంధిత గ్రామ పంచాయతీలో లేఅవుట్ ఫీజు చెల్లించి అనుమతి పొందాలి. రోడ్ల సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. కానీ చీరాలలో రియల్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పచ్చని పంట పొలాలను కన్వర్షన్ చేయకుండా ప్లాట్లు వేసి.. నివేశన స్థలాల పేరుతో లక్షలకు లక్షలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. తీరా ప్లాట్ కొనుగోలు చేసి ఇల్లు కట్టుకునేందుకు రుణాల కోసం బ్యాంక్‌లకు వెళుతుంటే లోన్లు రావటం లేదని కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయొద్దు

ఆర్‌డిఒ చంద్రశేఖర్‌నాయుడు

చీరాలలో అక్రమ లేఅవుట్లపై కఠిన చర్యలు తప్పవు. వాడరేవు, రామాపురం ప్రాంతాల్లో అక్రమ లేఅవుట్లు, రిసార్టులు భారీగా పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో బోర్డులు ఏర్పాటు చేసి.. ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నప్పటికీ.. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు రియల్టర్ల మాటలను నమ్మి మోసపోతున్నారు. చీరాల, వేటపాలెం మండలాల్లో పుట్టగొడుగుల్లా అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయి. వీటిపై పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ శాఖలతో కలిసి సమన్వయంతో ప్రత్యేక దృష్టి పెట్టాం. వ్యవసాయ భూములను కొనుగోలు చేసి, ఒడా అనుమతులు లేకుండా పంట కాలువలను పూడ్చి వెంచర్లు వేయడం పెద్ద సమస్యగా మారింది. స్క్వేర్ సెంటీమీటర్ల పేరుతో ప్లాట్లు విక్రయించి ప్రజలను మోసం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు 110కి పైగా అక్రమ వెంచర్లు గుర్తించాం. ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. త్వరలో మరికొన్ని అక్రమ లేఅవుట్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటాం.

బయ్యర్లు రాక..అమ్ముడుపోక..

(మొదటిపేజీ తరువాయి)

లభించడం లేదు. మొంథా తుపాను కారణంగా దెబ్బతినగా మిగిలిన పత్తి దిగుబడులు దళారుల వద్ద రూ.5 వేల నుంచి రూ.6 వేలకు అమ్ముకోక తప్పడం లేదు. కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోలు చేయడం లేదని తెలుసుకున్న దళారులు ధరను మరింతగా దిగజార్చుతున్నారు. ఈ ఏడాది వర్షాలతో ఓ వైపు దిగుబడి తగ్గిపోగా.. ధరలోనూ అన్యాయమే జరుగుతోందని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు చేయాలని, గిట్టుబాటు ధర కల్పించాలని ధర్నాలు చేసినా ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్లుగా కూడా లేదు. బయ్యర్లు రాక.. పత్తి రైతులు దిగుబడులు తీసుకురాక.. మొత్తానికి పత్తి కొనుగోలు కేంద్రం వెలవెలబోతోంది.

ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి- సిఎస్‌పురం రూరల్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలని ఎపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జెఎస్. ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ మండల శాఖ సమావేశం స్థానిక మెయిన్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ పిఆర్‌సి కమిటీని నియమించి, 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు దండే శ్రీనివాసులు, జి. రామక్రిష్ణ, చంద్ర శేఖర్, ఎన్.గాంధీ, చెన్నయ్య.. రవీంద్ర, జి.వెంకటేశ్వర్లు, ఒంగోలు వెంకటేశ్వర్లు, చిన్న నారాయణ, సుబ్బయ్య, మధుబాబు, పున్నమ్మ, సునీతా దేవి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు మార్గదర్శకులు..

సీనియర్ సైంటిస్ట్ చెరుకూరు మధు

మాట్లాడుతున్న చెరుకూరి మధు

ప్రజాశక్తి- పిసిపల్లి

ఉపాధ్యాయులు మార్గదర్శకులని విద్యార్థులకు దిశ, నిర్దేశాన్ని, చూపేది గురువులేనని ప్రముఖ శాస్త్రవేత్త చెరుకూరు మధు తెలిపారు. గురువారం ఆయన చదివిన పిసిపల్లి హైస్కూల్‌ను గురువారం సందర్శించారు. అనంతరం హెచ్‌ఎం సుబ్బరామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తాను పిసిపల్లి నుంచి అమెరికా వెళ్లి అక్కడ శాస్త్రవేత్తగా, ప్రముఖ ఫార్మసీ కంపెనీకి సీఈఓగా పనిచేయటం వెనకాల చదువు చెప్పిన ఉపాధ్యాయులే మార్గదర్శకులని తెలిపారు. తన బాల్యమిత్రుడు గల్లా చెన్నయ్య, ఉపాధ్యాయులతో తాను చిన్నప్పుడు చదివిన చదువులు, ఉపాధ్యాయులు గురించి చిన్ననాటి జ్ఞాపకాలను మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తాను జీవితంలో ఉన్నత స్థితికి చేరేందుకు గురువు యొక్క సూచనలు సలహాలు గొప్పవన్నారు. గురువు యొక్క సూచన సలహాలు పాటిస్తూ క్రమశిక్షణ చదువుకొని ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలన్నారు. అనంతరం కేజీబీవీలో ప్రిన్సిపల్ బి. సుజాత అధ్యక్షతన నిర్వహించిన సభలో మధు పాల్గొని ప్రసంగించారు. తాను చిన్నప్పుడు పడిన కష్టాలు మరియు ఉపాధ్యాయులు సూచనలు, సలహాలు గురించి వివరించారు. చదువుకు పేదరికం అడ్డు రాదన్న తన అనుభవాలను వివరించారు. అనంతరం కేజీబీవీ ఉపాధ్యాయులు మధు, విశ్రాంత ఉపాధ్యాయుడు గల్లా చెన్నయ్య సన్మానించారు.

అంగన్‌వాడీల నుంచి అక్రమ వసూళ్లు..

(మొదటిపేజీ తరువాయి)

నిరాకరించిన కార్యకర్తలను, యూనియన్ పనుల్లో చురుగ్గా వ్యవహరించే కార్యకర్తలను అధికారులు టార్గెట్ చేసుకుని వారి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇటీవల జరుగుమల్లిలోని ఒక కేంద్రాన్ని సందర్శించిన అధికారి ఓ కార్యకర్తను 'నీవెప్పుడు చస్తావ్..' అని దూషించి అవమానపరిచినట్లు తెలిసింది. కాగా కొన్ని ఎంపిక చేసుకున్న కేంద్రాలను తనిఖీల పేరుతో సందర్శించి లోపాలు గుర్తిస్తే రికార్డుల్లో నమోదు చేయడం, లేకుంటే తాఖీదు ఇవ్వడం వంటి చర్యలు కాకుండా రికార్డులు స్వాధీనం చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారనే విమర్శలున్నాయి. 2013లో బేస్తవారిపేట అంగన్వాడీ కేంద్రంలో గోడ కూలి ఇద్దరు పసివారు మరణించిన ఘటనలో కార్యకర్తను బాధితురాలిని చేస్తూ అప్పటి అధికారులు విధుల నుంచి తొలగించారు. కార్యకర్త కోర్టు ను ఆశ్రయించి పోస్టింగ్ తెచ్చుకోగా జిల్లా స్థాయి అధికారి ఆమెకు పోస్టింగ్ ఇవ్వకుండా నిరాకరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అంగన్వాడీలకు ఏడాదికి 20 సాధారణ సెలవులు ఉండగా అధికారుల కనుసన్నల్లో ఉన్నవారు, అనుయాయులుగా వ్యవహరించే కార్యకర్తలకు అదనపు సెలవులు ఇస్తున్నట్లు విమర్శలున్నాయి. కాగా కొందరు అధికారులు మామూళ్లు చెల్లిస్తే సెలవులు ఇస్తున్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. జిల్లా స్థాయి అధికారి కార్యకర్తలు, యూనియన్ నేతల నుంచి ఎటువంటి విజ్ఞాపన పత్రాలు కూడా తీసుకోవడం లేదని సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

అంగన్వాడీలపై వేధింపులు పెరిగాయి....

ఈదర అన్నపూర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

మునుపెన్నడూ లేనివిధంగా అంగన్వాడీ కార్యకర్తలపై అధికారుల వేధింపులు పెరిగాయి. ప్రాజెక్టు డైరెక్టర్ కనీసం అంగన్వాడీల సమస్యలపై వినతిపత్రం స్వీకరించడానికి కూడా నిరాకరిస్తున్న పరిస్థితి వుంది. జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం నిర్వహించమని విజ్ఞప్తి చేసినా ఆలకించని పరిస్థితి నెలకొంది.

రైలు ఢీకొని అంగన్‌వాడీ కార్యకర్త మృతి

రమాదేవి (ఫైల్)

ప్రజాశక్తి-శింగరాయకొండ

రైలు ఢీకొన్న ఘటనలో అంగన్‌వాడీ కార్యకర్త మృతిచెందారు. ఈ ఘటన శింగరాయకొండ రైల్వే స్టేషన్ పరిధిలోని సోమరాజు పల్లి రైల్వే గేటు వద్ద గురువారం చోటుచేసుకుంది. సోమరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్‌సి కాలనీలో అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న కరేటి రమాదేవి(61) శింగరాయకొండ నుంచి సోమరాజు పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లేందుకు రైలు పట్టాలు దాటుతుంది. అదేసమయంలో గూడ్స్ రైలు ఢీకొంది. దీంతో రమాదేవి శరీరం ముక్కలు ముక్కలైంది. గూడ్స్ రైలు డ్రైవర్ రైలును ఆపి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతురాలికి మూడు నెలల్లో రిటైర్మెంట్ ఉంది. రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహానికి పంచానామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. సిఐటియు జిల్లా నాయకులు టంగుటూరి రాము, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కరిమున్నీసా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రిజ్వానా రైల్వే ట్రాక్ వద్ద రమాదేవి మృతదేహాన్ని సందర్శించారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ప్రజాశక్తి- కనిగిరి

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు సచివాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. పాతూరులోని డీప్ బోర్ వద్దగల మోటార్ మరమ్మతులకు గురైంది. దీంతో గత 15 రోజుల నుంచి నీటి సమస్య నెలకొంది. సమస్యను స్థానిక మహిళలు, ప్రజలు సచివాలయ ఎమినిటీ సెక్రటరీ, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ పరిష్కరించకపోవడంతో ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకులు స్పందించి మోటార్ మరమ్మతులు చేయించి నీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-దర్శి : స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. విజయవాడలోని ఫాక్ట్, ఎరువుల కంపెనీ సౌజన్యంతో కెవికె కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే ఎరువులను వినియోగించు కోవాలన్నారు. యూరియా ఎక్కువగా వినియోగించడం వల్ల .పొలం భూసారం కోల్పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు టి.వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ టి.మానస, దర్శిఎఒ రాధ, విజయవాడ ఫాక్ట్ జోనల్ మేనేజర్ రాఘవేంద్ర, సేల్స్ ఆఫీసర్ లోక్ నాథరెడ్డి పాల్గొన్నారు.

హరిహర క్షేత్రంలో పడి భజన

ప్రజాశక్తి చీమకుర్తి

చీమకుర్తిలోని హరిహర క్షేత్రంలో అయ్యప్ప పడిభజన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ శిద్దా రాఘవ. లక్ష్మీ పద్మావతి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు వెంకటసుబ్బమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు శిద్దా పాండురంగారావు, సుధావలి దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME & DOB

I, **SHAHIL** Son of **BALAMURTHY THAMMAI SETTY** resident of Village - - ARDHAVEEDU; Post - ARDHAVEEDU, Teh - ARDHAVEEDU Distict - PRAKASAM, State - Andhra Pradesh, PIN-523 335 have changed my name from **SHAHIL** to **THAMMISETTY SHAHIL** vide Affidavit dated 11-12-2025 before HON'BLE PRINCI-PAL JUNIOR CIVIL JUDGE COURT, GIDDALUR

CHANGE OF NAME & DOB

I, **VENKATA LAXMI** is spouse of **BALAMURTHY THAMMAI SETTY**, resident of Village ARDHAVEEDU; Post ARDHAVEEDU, Teh ARDHAVEEDU Distict -PRAKASAM, State Andhra Pradesh, PIN-523 335 have changed my name from **VENKATA LAXMI** to **THAMISETTY VENKATA LAKSHMI** and my Date of Birth from **18 JUL 1986** to **01 JAN 1986** vide Affidavit dated 11-12-2025 before HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE COURT, GIDDALUR.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్)

HMOP 242/2025

Between:
PARSWAM RAJYALAKSHMI... Petitioner
V/S
PARSWAM RAMU ... Respondent
To,
PARSWAM RAMU S/o Rama Rao Age 32 years, R/o H.No: 4-52, kotikalapudi village, Addanki Mandal, BAPATLA Dist.

పై నెంబరు హెచ్ఎంఓపి లో పిటిషనర్ రెస్పాండెంట్ పై పిటీషన్ వేయగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం ది. 16-12-2025 కు వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది. 16-12-2025

ఇట్లు..
బి.రామమోహనరావు,
చంద్ర రాజేశ్వరరావు,
పిటీషనర్ తరపు న్యాయవాదులు
నరసరావుపేట, పల్నాడు జిల్లా

సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి

13న ఖోఖో జట్లు ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

మేకల సీతారాంరెడ్డి

త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మేకల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో సీనియర్స్, జూనియర్స్‌కు జిల్లా స్థాయి జట్లు ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందని ఖో ఖో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి రఘుబాబు, కరిచేటి హనుమంతరావు గురువారం తెలిపారు. ఈనెల 13న శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా పంగులూరులో మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం, ఎస్ఆర్ఆర్ ఖో ఖో అకాడమీలో సీనియర్స్ (మెన్), జూనియర్స్ (బాయ్స్) సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సెలక్షన్స్‌లో పాల్గొనే జూనియర్ బాయ్స్ 2025 డిసెంబర్ 31 నాటికి 18ఏళ్లలోపు ఉండాలని, 2008 జనవరి 1 తరువాత పుట్టిన వారు అర్హులని చెప్పారు. క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం తీసుకొని హాజరు కావాలని అన్నారు. సీనియర్ (మెన్) కేటగిరీకి సంబంధించిన అభ్యర్ధులు ఆధార్ కార్డు లేదా టెన్త్ క్లాస్ మార్కుల మెమో తప్పనిసరిగా తీసుకురావాలని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే 98481 56652 నెంబరులో సంప్రదించాలని రఘుబాబు, హనుమంతరావు తెలిపారు.

ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - రేపల్లె

శంకుస్థాపన చేస్తున్న శివప్రసాద్

జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా త్రాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ తెలిపారు. మండలంలోని బేతపూడిలో రూ.91 లక్ష వ్యయంతో మూడు వాటర్ ట్యాంకులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినా పనులు అంతంత మాత్రంగానే జరిగాయనే విమర్శలు వచ్చాయి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించిందని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కుడుతపూడి నరసింహారావు, పరుచూరి గోపాలకృష్ణ గోకలే, పరుచూరి రాఘవ, వేములపల్లి బసవేశ్వరరావు, పరుచూరి బసవశంకర్, కారుమూరి జ్యోతి, ఏసు పాదం, బి వీరయ్య, ధర్మతేజ, కె నరసింహ, సోమయ్య, ఇఒఆర్‌డి వివిడివిఎస్ ప్రసాద్, గ్రామ కార్యదర్శి పుష్పకుమారి పాల్గొన్నారు.

విద్యార్థులను శ్రీశైలం తీసుకెళ్తున్న రోటరీ సభ్యులు

'యువ చైతన్యం' ద్వారా శ్రీశైలం పర్యటన

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యువ చైతన్యం ప్రోగ్రాం ద్వారా విద్యార్థులను శ్రీశైలం తీసుకెళ్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ గురువారం తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 270 మంది విద్యార్థులను శ్రీశైలం తీసుకెళుతున్నారని తెలిపారు. అందులో పంగులూరుకు చెందిన విద్యార్థులు రాయని జ్యోతిర్మయి, తన్నీరు అర్చన, షేక్ నౌషిన్‌లను ఎంపిక చేసి తీసుకు వెళుతున్నట్లు చెప్పారు. గురువారం బయలుదేరి వెళుతున్నామని, మూడు రోజులు పాటు అక్కడే ఉండి అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పర్యటనలో మంచి స్థాయిలో ఉన్న అనేక మంది మేధావులు, అధికారులు పాల్గొని విద్యార్థులకు పలు విషయాలు తెలియజేస్తారని తెలిపారు.

రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి కోరారు. సిఐటియు మహాసభల పోస్టర్‌ను ఆమె గురువారం ఆవిష్కరించారు. స్థానిక బస్సు డిపో వద్ద నిర్వహించిన ఐకెపి విఒఎ యూనియన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహించే సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని అన్నారు. కార్మిక హక్కులు కాలరాస్తున్నాయని అన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న వెలుగు విఒఎలకు కనీస వేతనాలు చెల్లించడం లేదని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది పేదమహిళల అభ్యున్నతికి పనిచేసే విఒఎల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. తక్షణమే విఒఎలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు అఖిలభారత మహాసభలు రాష్ట్రంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 15 నుంచి యూనియన్ సభ్యులు తమ ఇళ్లపై సిఐటియు పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యుల విఒఎలకు వేతనాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని, ఆన్లైన్ పనుల్లో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. రెండేళ్ల స్త్రీనిధి ఇన్సెంటివ్స్ చెల్లించాలని, రూ.10లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని వినతి పత్రంలో కోరారు. పాలకులు మారినప్పుడల్లా విఒఎల అక్రమ తొలగింపులు పెరుగుతున్నాయని అన్నారు. దీనిని నివారించాలంటే హెచ్ఎఆర్ పాలసీ అమలు అవసరమని అన్నారు. ఐడి కార్డులు, యూనిఫాం ఇవ్వాలఇన అన్నారు. కార్యక్రమంలో ఐకెపి విఓఏ యూనియన్ నాయకులు తులసి, వనజాక్షి పాల్గొన్నారు.

భట్టిపోలు : సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సందర్భంగా జనవరి 4న జరిగే

భట్టిప్రోలులో కార్మికులతో మాట్లాడుతున్న ధనలక్ష్మి

భారీ ప్రదర్శన, బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మహాసభల పోస్టర్ స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి గురువారం విష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి కార్మికుల హక్కులు కాలరాసే విధంగా లేబర్ కోడ్ బిల్లును తీసుకొచ్చిందని, కార్మికులు గొంతు నొక్కే విధానాన్ని అవలంబిస్తుందని అన్నారు. ఈ లేబర్ కోడ్‌ల వల్ల కార్మిక వర్గ ప్రయోజనాల కన్నా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే తీసుకువచ్చారని అన్నారు. లేబర్ కోడ్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొట్టమొదటగా ఆంధ్ర రాష్ట్రంలో సిఐటియు జాతీయ మహాసభలు ఐదు రోజులు పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉక్కు నగరమైన విశాఖపట్నంలో జరుగుతున్న మహాసభలకు ప్రత్యేకత నేపథ్యంలో మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. కార్మిక వర్గంపై జరుగుతున్న దాడిని తిప్పు కొట్టి దానికోసం కార్మికులు, ఉద్యోగులు కలిసి ఐక్య పోరాటాలు నిర్వహించడానికి మహాసభల్లో పిలుపు నివ్వటం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మనిలాల్, జిల్లా కార్యదర్శి పి మనోజ్ కుమార్, మండల అధ్యక్షురాలు రమాదేవి, సిఐటియు నాయకులు సుజాత, శేషు కుమారి పాల్గొన్నారు.

రేపల్లె : సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని శ్రామిక మహిళలు మెప్మా ఆర్పిలో గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ధనలక్ష్మి మాట్లాడారు. విశాఖపట్నంలో జనవరి 4న బహిరంగసభకు శ్రామిక మహిళలు తరలి రావాలని కోరారు. డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4వరకు సిఐటియు అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్నట్లు తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో డ్వాక్రా మహిళలను ఆర్గనైజ్ చేస్తున్న మెప్మా ఆర్పి సమావేశం నిర్వహించారు. సిఐటియు నిర్వహించిన దశల వారి పోరాటాల ఫలితంగా కొన్ని సమస్యలు పరిష్కారమైనట్లు చెప్పారు. ప్రభుత్వాలు అత్యంత తక్కువ వేతనాలకు, శ్రామిక మహిళలతో పని చేయించుకుంటూ ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్నాయని అన్నారు. ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. హెచ్ఆర్ పాలసీ అమలుచేయాలనే డిమాండ్లపై సిఐటియు అఖిల భారత మహాసభల్లో చర్చిస్తామని అన్నారు. జనవరి 4న జరిగే బహిరంగ సభకు మెప్మా ఆర్పీలు తరలిరావాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి సిహెచ్ మణిలాల్, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

మార్టూరు : సిఐటియు 18వ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కె ఉమామహేశ్వరరావు, మజఫర్ అహమద్, దయారమాదేవి పిలుపునిచ్చారు. స్థానిక సివిల్ సప్లయిస్ కార్యాలయం వద్ద ముఠా యూనియన్, రైతు సంఘం నాయకులు మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగనున్న సిఐటియు అఖిల భారత మహాసభల్లో కార్మికులు, కర్షకుల ప్రయోజనాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణిని వ్యతిరేకించాలని అన్నారు. ముఠా కార్మికులకు రక్షణ చట్టాలు అమలు చేయాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టాలు అమలు చేయాలనే డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ సిఐటియు నాయకులు చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు, రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, శేషాద్రి, ఎనికపాటి రాంబాబు, బోడెంపూడి సూరిబాబు, ముఠా యూనియన్ నాయకులు టి నాగరాజు, ఎం చిన్ని, బుడే, నారాయణరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

రేపల్లెలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

మార్టూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

మెటీరియల్ పంపిణీ చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండలంలోని ముత్తుపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి చదువుతున్న 51 మంది విద్యార్థులకు యుటిఎఫ్ ప్రచురించిన స్టడీ మెటీరియల్‌ను నగరం ఇండియన్ బ్యాంక్ సౌజన్యంతో గురువారం పంపిణీ చేశారు. హెచ్ఎం కె వనజాక్షి, బ్యాంక్ మేనేజర్ కోట ప్రభుకిరణ్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని అనంతవరం కెవివిఆర్ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి చదువుతున్న 30మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి శిరీష, గ్రానైట్స్ అధినేత రావి శ్రీనివాసులు మోడల్ టెస్ట్ పేపర్లను అందించారు. హెచ్ఎం ఎం రాఘవరెడ్డి, రావి వెంకటరత్తయ్య పాల్గొన్నారు.

బట్టిప్రోలు : స్థానిక తమన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల్లో చదువుతున్న బీసీ హాస్టల్ విద్యార్థులకు కుమారి సాదు హేమశ్రీ జ్ఞాపకార్థం వారి తండ్రి సాదు విజయకుమార్ యుటిఎఫ్ ప్రచురించిన 10వ తరగతి మోడల్ టెస్ట్ పేపర్ పుస్తకాలు గురువారం ఉచితంగా అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లికార్జునరావు, హెచ్ఎం సిహెచ్ రామ కోటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్ కుమార్, యుటిఎఫ్ అధ్యక్షులు అల్తాఫ్ సెన్, ఎస్ పున్నయ్య పాల్గొన్నారు.

యద్దనపూడిలో టెస్ట్ పేపర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బుక్స్ అందజేస్తున్న భట్టిప్రోలు యుటిఎఫ్ నాయకులు

భూములు పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్

దేవాదాయ భూములు పరిశీలన

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని కొనికి దేవాదాయ సముదాయాలకు సంబంధించి భీమవరంలోని భూములను దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్, ఇంకొల్లు దేవాదాయ సముదాయాల బాధ్యులు, ఇంకొల్లు గ్రూప్స ఇన్చార్జి సిహెచ్ వేణుబాబు గురువారం పరిశీలించారు. భీమవరంలో ధర్మతోపు, ఊర చెరువు మాన్యం కుంటలను తనిఖీ చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ, ఉన్నత అధికారుల సూచన మేరకు రాష్ట్రంలోని దేవాలయాల భూములు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇంకొల్లు, కొణికి, ఇడుపులపాడు గ్రూపుల భూములు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వెంటనే వెబ్ లాండ్, ఆన్లైన్లోనూ దేవాదాయ శాఖకు సంబంధించిన దేవుడి మీద ఉన్నది, లేనిది గుర్తిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత గుడి దేవుళ్ళ మీద పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నది, లేనిది చూస్తున్నట్లు తెలిపారు. పాస్ పుస్తకాలు లేకపోతే దేవుడి పేరుమీద పుస్తకాలు మంజూరు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో భీమవరం విఆర్ఒ కృష్ణ ప్రసాద్, ఇంకొల్లు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

336 టిడ్కో ఇళ్లు రద్దు..

కేటాయించిన ఇళ్లు పూర్తి చేయడంలో పాలకుల నిర్లక్ష్యం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగర పరిధిలోని లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ఇవ్వటంలో పాలకులు, అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. 2014-2019 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన టిడ్కో ఇళ్లను గత వైసిపి ప్రభుత్వం కూడా పూర్తిచేయకుండా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం అదే నిర్లక్ష్యం కొనసాగుతోంది. తాజాగా ఒంగోలు నగర పరిధిలోని 336 టిడ్కో ఇళ్లను రద్దు చేయడంతో వాటి పట్ల పాలకుల, అధికారుల చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోంది.

2014-19 పాలన సమయంలో తెలుగుదేశం ప్రభుత్వం 16,656 టిడ్కో ఇళ్లు మంజూరు చేసింది. అందులో కేవలం 6,000 మాత్రమే నిర్మాణం ప్రారంభమయ్యాయి. వీటిలో కూడా ఇళ్లు పునాది స్థాయి కంటే తక్కువ కట్టుబడి కారణంతో 2021లో 1872 ఇళ్లు రద్దు చేశారు. మిగిలిన 4,128 లో ఉచితంగా నిర్మించి ఇచ్చే 300 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన 336 గృహాల నిర్మాణం అసలు నిర్మాణం ప్రారంభం కాలేదు. వీటిలో చింతల వద్ద 192 ఉండగా.. కొప్పోలులో 144 ఉన్నాయి. వీటిని అసలు నిర్మాణమే చేయకూడదని పాలకులు భావించారు. ఆ ఇళ్లను రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

పాలకపక్ష నేతల్లో కనిపించని చొరవ

2019-24 మధ్య కాలంలో గత వైసిపి ప్రభుత్వం టిడ్కో ఇళ్లు పూర్తి చేయలేకపోయింది. ఎన్నికల ముందు పదివేల మందికి ఇళ్ల స్థలాలు పేరుతో చేసిన ప్రయత్నం కూడా ప్రజలకు ఉపయోగం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో నగరంలోని ప్రజలకు టిడ్కో ఇళ్లను పూర్తి చేసి ఇచ్చే అవకాశాన్ని ఉపయోగించుకోకోవటంలో ఒంగోలులో పాలకపక్ష నేతలు చొరవ చూపక పోవడానికి కారణం ఏమిటో అర్థం కావటం లేదు.

జిల్లాలో ఉపాధ్యాయుల క్రీడలకు సన్నాహాలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లాలో ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రీడా పోటీలు ఈ నెల 13, 14 తేదీల్లో డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి. రేణుక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయుల కోసం క్రికెట్, త్రోబాల్ (మహిళా ఉపాధ్యాయులు) టోర్నమెంట్లకు జిల్లాలోని 38 మండలాలలో ఆసక్తిగల ఉపాధ్యాయ ప్లేయర్లు తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఒంగోలు డివిజన్ క్రికెట్ పూల్ ఎ విభాగం పివిఆర్ బాయ్స్ హైస్కూల్, బి విభాగం డిఆర్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్స్,త్రోబాల్ (మహిళలు) డిఆర్ఆర్ఎం మున్సిపల్ హై స్కూల్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్కాపురం డివిజన్ కు సంబంధించిన అన్ని టోర్నమెంట్లు మార్కాపురం హైస్కూల్ లోనిర్వహిస్తారని తెలిపారు. కనిగిరి డివిజన్‌కు సంబంధించిన అన్ని మ్యాచ్‌లు కనిగిరి డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. టోర్నమెంట్లు నూతన జిల్లాల ప్రతిపాదికన నిర్వహిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అవసరమైన వివరాల కోసం సంబంధిత ఉపవిద్యాశాఖాధికారులు లేదా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీలను సంప్రదించాలని సూచించారు. జిల్లాలో ఉపాధ్యాయుల క్రీడా ప్రోత్సాహానికి ఈ టోర్నమెంట్లు ఎంతో దోహదం చేస్తాయని డిఈఓ రేణుక పేర్కొన్నారు.

డిఇఒకు శుభాకాంక్షలు తెలుపుతున్న యుటిఎఫ్ నేతలు

డిఇఒకు యుటిఎఫ్ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా జిల్లా విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన సి.వి. రేణుక, జిల్లా సర్వశిక్ష అభియాన్ అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఏపీసీ) దాసరి అనిల్ కుమార్ లను యుటిఎఫ్ ప్రకాశం జిల్లా నాయకత్వం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది. అధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై, ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలో విద్యా రంగ పురోగతిపై, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చ జరిగింది. విద్యాశాఖ అధికారులను కలిసిన వారిలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.రవి, కోశాధికారి చిన్న స్వామి, జిల్లా కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, ఎం సంధ్యారాణి, డి జోష్న, వై వెంకట్రావ్, కె లక్ష్మీనారాయణ, ఆర్ నారాయణ, తోట శ్రీనివాసరావు, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ మెంబర్ వెంకటరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వెంకటరావు

డివిజనల్ టెలిఫోన్ అడ్వయిజరీ కమిటీ మెంబర్‌గా వైసిపి నాయకులు రాయిని వెంకటరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన మాజీ సిఎం జగన్‌మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వైవి. సుబ్బారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 పరిధిలో శుక్రవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సమతా నగర్, టీచర్స్ కాలనీ ,రాజుల కాలనీ మరియు మధ్యాహ్నం ఒంటి గంట నుండి సాయంత్రం 4 గంటల వరకు జెడ్ పి కాలనీ, గాంధీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా విద్యార్థులు మెరిసిన నేపథ్యంలో గురువారం నాడు జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక విజేతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అండర్-14 ఫెన్సింగ్ విభాగంలో జంపాని జగదీశ్వర్ వ్యక్తిగత ఈవెంట్లో రజత పతకం, జట్టు ఈవెంట్లో స్వర్ణ పతకం సాధించగా, జంపాని శ్రీ సాయి చరణ్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం, జట్టు విభాగంలో బంగారు పతకం సాధించారు.

ఫెన్సింగ్ క్రీడాకారులను అభినందిస్తున్న డిఇఒ రేణుక

విజేతలు త్వరలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల డిఇఓ క్రీడాకారులు, స్కూల్ గేమ్స్ సెక్రటరీలు డాక్టర్ చెక్క వెంకటేశ్వర్లు, ఏ. శిరీషకుమారిలను అభినందించారు. కాగా శ్రీ సాయి చరణ్, జగదీశ్ ఒంగోలు పబ్లిక్ స్కూల్లోఎనిమిది, ఆరు తరగతులు చదువుతున్నట్లు వారు తెలిపారు

క్రీడాకారులు ఇరువురు అన్నదమ్ములుగా, తండ్రి పోలీస్ కానిస్టేబుల్‌గా గుర్తించిన డిఇఒ క్రీడాకారుల తండ్రి బ్రహ్మయ్యని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డిఈఓ రేణుక జిల్లా క్రీడా రంగానికి ఇవి గర్వకారణ విజయాలుగా పేర్కొంటూ, రాష్ట్రం, దేశానికి మంచి పేరు తీసుకురాగల సామర్థ్యం వీరిలో ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో నిలవాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏడాదిలోనే ప్రజలకు చేరువైన 'మెడిక్యూర్'

హాస్పిటల్‌లో ఘనంగా తొలి వార్షికోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నగరంలోని రాంనగర్ నాలుగో లైన్‌లో ఉన్న మెడిక్యూర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మొదటి సంవత్సర వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ డాక్టర్ శ్రీధర్‌బాబు, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ రవళి, మేనేజర్ దాసరి సుధాకర్, వైద్య బృందం హాస్పటల్ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ. తొలి ఏడాదిలోనే మెడిక్యూర్ వైద్య సేవలు ప్రజలకు చేరువయ్యాయన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో కొన్ని రాయితీలతో పై వైద్యసేవలు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. మెడిక్యూర్ వైద్యశాలకు వస్తే ఎలాంటి రోగాలైనా క్యూర్ చేసుకొనే వెళతారనే ధీమాను జిల్లా ప్రజలకు

వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైద్యులు

ఏడాదిలోనే కలిగించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం సెమీ క్రిస్మస్ వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫెన్సింగ్‌లో 'జంపాని' సోదరుల ప్రతిభ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జంపాని సోదరులు

ప్రతిభకు ప్రాంతంతో పనిలేదని నిరూపించారు జంపాని సోదరులు. సముద్రతీర ప్రాంతంలో జన్మించిన ఇరువురు ఫెన్సింగ్ క్రీడలో రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి జాతీయ స్థాయిలో తల పడేందుకు సిద్ధం అవుతున్నారు. కొత్తపట్నం మండలం గమళ్ల పాలెం గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ జంపాని బ్రహ్మయ్య పెద్ద కుమారుడు జంపాని శ్రీ సాయి చరణ్ (8వ తరగతి) ఇప్పటికే మూడు నేషనల్స్ ఆడి తన ప్రతిభ ప్రూవ్ చేసుకున్నాడు. ఈసారి కూడా అండర్-14 విభాగంలో బంగారు పతకం సొంతం చేసుకొని నెల్లూరులో జరిగిన 69వ ఎస్‌జిఎఫ్ఐ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అదే దారిలో తమ్ముడు జంపాని జగదీశ్వర్ (6వ తరగతి) కూడా ముందంజలోనే నిలిచాడు. గతంలోనూ నేషనల్స్‌లో గోల్డ్ కొట్టిన జగదీశ్వర్ ఈసారి రాష్ట్రస్థాయిలో మెరిసి మరోసారి జాతీయ వేదికపై అడుగుపెట్టే అర్హత దక్కించుకున్నాడు. ఇరువురు ఒంగోలు పబ్లిక్ స్కూల్‌కు చెందిన సోదరులు వరుసగా బంగారు పతకాలు కొల్లగొట్టి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం గమనార్హం. ఈ బాలురకు శిక్షణ అందించిన ఒంగోలు ఫెన్సింగ్ క్లబ్ గురువు చిరంజీవి మాస్టర్ కష్టం-పట్టుదల ప్రతిఫలం ఈ విజయం. తూర్పు గాలి వీచే సముద్రతీరపు గమళ్ల పాలెం నుంచి ఒలింపిక్ స్థాయి క్రీడైన ఫెన్సింగ్‌లో వరుసగా జాతీయస్థాయికి చేరడం అరుదని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

జాతీయస్థాయి పోటీలు త్వరలో మహారాష్ట్రలో జరగనున్న నేపథ్యంలో ఈ సోదరులను ప్రకాశం జిల్లాకు కొత్తగా వచ్చిన విద్యాశాఖాధికారి సి.వి. రేణుక ప్రత్యేకంగా అభినందించారు. స్పోర్ట్స్ రంగంలో గ్రామీణ ప్రాంతాల పిల్లలు అవకాశాలు లభిస్తే ఏ స్థాయినైనా చేరగలరని జంపాని సోదరులు మరోసారి రుజువు చేశారు.జిల్లా క్రీడాభిమానులు, పాఠకులు ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న అసోసియేషన్ నూతన కార్యవర్గం

క్వారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా శిద్దా సుధీర్

ప్రజాశక్తి-చీమకుర్తి

గెలాక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా శిద్దా సుధీర్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. గెలాక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఆర్వి రవిచంద్రన్, ఉపాధ్యక్షులుగా శిద్దా భరత్, పి.శ్రీధర్ ఆనంద్, శిల్పారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. జాయింట్ సెక్రటరీగా సి నవీన్ కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కోశాధికారిగా చలువాది బదరీ నారాయణతో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పలువురు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు శిద్దా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనపై ఉంచిన బాధ్యతను నెరవేరుస్తానని పేర్కొన్నారు. అందరి సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిద్దా సుధీర్‌కుమార్‌తో పాటు, నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సీనియర్ నాయకులు శిద్దా హనుమంతరావు, డాక్టర్ కె.సుబ్బారెడ్డి, ఎస్.ఏ.అజీమ్, ఆర్.లక్ష్మీనారాయణ, సురేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, జయరాంరెడ్డి, అనిల్ రెడ్డి, ఓ శివరాం, సూర్య గ్రానైట్ శ్రీనివాసరావు, భూగర్భ జనుల శాఖ డిడి రాజశేఖర్, ఏడి ఎంజి రామచంద్ర, ఏజీ వర్మ, నూనె వంశీకృష్ణ, టీవీ మురళీమోహన్‌రావు, పలువురు గ్రానైట్ యజమానులు, మేనేజర్లు పాల్గొన్నారు.

విజేతలతో నిర్వాహకులు, ఎంఎల్‌ఎ నరేంద్రవర్మరాజు

క్రీడలతో ఉజ్వల భవితకు పునాది

ప్రజాశక్తి - బాపట్ల

క్రీడలు విద్యార్థుల ఉజ్వల భవితకు పటిష్టమైన పునాదులు వేస్తాయని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కెవిఆర్ కెవిఆర్ అండ్ ఎంకెఆర్ కళాశాల 45వ క్రీడా వార్షికోత్సవం, డాక్టర్ డిఎస్ రాజు జూనియర్ కళాశాల 29 క్రీడా వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, ప్రత్యేక పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాశక్తిని పెంపొందించేందుకు పాఠశాలలు కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించుకోవాలని అన్నారు. వారిలోని క్రీడా ప్రతిభ వెలిగితేయాలని అన్నారు. క్రీడాకారులతోనే శక్తి వంతమైన సమాజం నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

గోపీచంద్‌కు నివాళులర్పిస్తున్న వరికుటి గౌతం

వైసిపి నాయకులు గోపీచంద్ మృతి

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని కూచిపూడికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు దారా గోపీచంద్ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తనయుడు వరికూటి గౌతం నివాళులు అర్పించారు. మేధావుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షులు ఈశ్వర్‌దత్తు, ఎంపీటీసీ తెనాలి నరసింహారావు, వైసిపి గ్రామ అధ్యక్షులు శ్యాంబాబు, మాన్యం రాఘవులు, ఈశ్వర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

మాట్లాడుతున్న బాపట్ల ఎస్‌ఈ ఆంజనేయులు

విద్యుత్ అధికారుల దాడులు

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. దీనిలో 49 కేసులు నమోదు చేశారు. రూ4.16 లక్షల అపరాధ రుసుం విధించినట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ అధికారులు 30 బృందాలుగా ఏర్పడి పోల్ టు పోల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ జిల్లా ఎస్సీ ఆంజనేయులు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వడానికి విద్యుత్ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన, లోడు అనుమతికి మించి వినియోగించినా శిక్షార్హులౌతారని అన్నారు. ప్రభుత్వం రాయితీ ఇచ్చిన సమయంలో అదనపు లోడుకు కావాల్సిన వాళ్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సూర్యఘర్ సోలార్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో చీరాల ఈఈ జాన్ థామస్, డిపి ఈఈ ఎం భాస్కరరావు, పర్చూరు, చీరాల, వేటపాలెం డిప్యూటీ ఈఈలు జె శ్రీనివాసులు, బి హరి ప్రసాద్, కారంచేడు ఎఇ జి రాంబాబు పాల్గొన్నారు.

నిధులు లేకుండా పనులెలా ఇస్తాం.?

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం వాడి వేడిగా ఎంపిపి డివి లలిత కుమారి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించి పనుల వివరాలు సమావేశం దృష్టికి తెచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతుండగా మండల పరిషత్తు నిధుల నుండి జరగాల్సిన పనులపై మండల ఉపాధ్యక్షులు పిచ్చయ్య శాస్త్రి అధికారులను ప్రశ్నించారు. ఎంపిటిసిల ప్రాదేశికాల పరిధిలో పనులు జరిపించడానికి తీర్మానాలు, సాంకేతిక అనుమతులు మంజూరు చేసినప్పటికీ వర్క్ ఆర్డర్ ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. దీంతో ఎంపిడిఒ వెంకట రమణ బదులిస్తూ ఇప్పటివరకు మండల పరిషత్‌లో ఉన్న వివిధ రకాల నిధులు ప్రతి ఎంపీటీసీకి కేటాయించి పనులు జరిపించామని తెలిపారు. ప్రస్తుతం ఎలాంటి నిధులు లేనందున పనులకు సిఫారసు చేయడం లేదన్నారు. మండల ఉపాధ్యక్షులు పిచ్చయ్య శాస్త్రి, జడ్పిటిసి తిరువీధుల

ఎంపిటిసిల మధ్య జరుగుతున్న వాగ్వాదం

ఉదయభాస్కరి, బాలాజీ మాత్రమే అందరి ఎంపీటీసీల పనులు తీసుకుని చేస్తున్నారని అన్నారు. వీరిరువురికే మండలంలోని పనులు ఇవ్వడం ఎలా సాధ్యపడుతుందని సభ్యులు ప్రశ్నించారు. ఒకరే ఐదు, ఆరు పనులు నమోదు చేసుకొని అప్పగించి తమకు నిధులు మంజూరు చేయాలంటే ఏ విధంగా కుదురుతుందని అన్నారు. తాను ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టే నాటికి రూ.75 లక్షల నిధులు మురిగి పోయాయని అన్నారు. ఆ సమయంలో ఏ ఒక్కరు పనులు చేయకుండా గడిచిన ఏడాది కాలం నుండి తనకు పని కావాలని వస్తుననప్పటికీ నిధుల లభ్యతను బట్టి అందరు ఎంపీటీసీలకు నిధులు కేటాయిస్తామనిరు. ప్రస్తుతం మండలంలో ఎలాంటి నిధులు లేనందున మంజూరు చేయటం సాధ్యపడదని అన్నారు. దీంతో పల్లికోన ఎంపీటీసీ దున్న తిరుపతి బాబు జోక్యం చేసుకొని ఉన్న నిధులను ప్రతి ఒక్కరికి అధికారులు కేటాయిస్తూనే ఉన్నారని అన్నారు. గతంలో రూ.75 లక్షల నిధులు మునిగిపోయాయన్న విషయం మీరు ఎందుకు గుర్తించరని అన్నారు. దీంతో వాగ్వవాదం నెలకొంది. వాగ్వివాదాలు తారాస్థాయికి చేరడంతో ఎంపిపి అర్ధాంతరంగా సమావేశం ముగించారు. కార్యక్రమంలో జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి, మండల ఉపాధ్యక్షులు మల్లోలు ఉషారాణి, డిప్యూటీ తహశీల్దారు అనగానీ శాంతా లక్ష్మి, ఎంపీటీసీలు, డిప్యూటీ ఎంపిడిఒ విజయబాబు, పంచాయతీ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

'రాజకీయ కక్షల కేసుల్లో రౌడీషీట్ ఏంటి?'

కార్యకర్తలతో పోలీసు స్టేషన్ వద్ద కోన రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల

రక్షణగా నిలవాల్సిన పోలీసులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుంటే ఎవరికి చెప్పుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వద్దకు వెళ్ళే అవకాశం ఉందని, ఎటువంటి సమాచారం ఇవ్వకుండా రాత్రికి రాత్రే వైసిపి నాయకులు, కార్యకర్తలకు నోటీసులు ఇచ్చి అరెస్టులు చేయడంపై పోలీసు స్టేషన్ వద్ద ఆయన మాట్లాడారు. నాయకులను అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. తాను 22ఏళ్ళ రాజకీయంలో ఇంత వరకు ఎవరు నోటీసు ఇవ్వలేదని, ఇప్పుడు నోటీసు ఇవ్వటంతోపాటు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. వైసిపి జిల్లా ఆధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య, జోగి రాజాను అదుపులోకి తీసుకుని వదిలిపెట్టారు. రఘుపతిని అరెస్టు చేశారని తెలియగానే నాయకులు, కార్యకర్తలు పోలీసు స్టేషన్ వద్దకు చేరుకున్నారు.

చెరుకుపల్లి : మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి మాచర్ల కోర్టులో గురువారం లొంగిపోయిన నేపథ్యంలో వైసిపి రేపల్లె, వేమూరు ఇన్చార్జిలైన ఈపూరు గణేష్, వరికూటి అశోక్ బాబుకు పోలీసులు బుధవారం అర్ధరాత్రి నోటీసులు అందజేశారు. గురువారం పిన్నెల్లి బ్రదర్స్ కోర్టులో లొంగిపోతున్న నేపథ్యంలో ఏమైనా ఉద్రిక్త వాతావరణం నెలకొంటుందని, నిరసనలు జరుగుతాయనే ఉద్దేశంతో ముందస్తుగా వైసీపీ నాయకుల ఇళ్ల వద్దకు పోలీసులు వెళ్లి నోటీసులు రేపల్లె వైసిపి ఇన్చార్జి డాక్టర్ గణేష్‌కు నోటీసులు అందజేశారు. పొన్నపల్లి ఆది శంకర వ్యాలీలో నివాసం ఉంటున్న వేమూరు ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు నివాసం వద్ద పోలీసులు నోటీసులు అందజేసి ఆయనను బయటికి వెళ్లకుండా అడ్డుకున్నారు. పోలీసులు వినకపోవడంతో ఆయన తన అనుచరులతో కలిసి చెరుకుపల్లి ఐలాండ్ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. రెడ్ బుక్కు రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రాజ్యాంగం నడపాలని నినాదాలు చేశారు.

ఇంకొల్లు : వైసిపి ఇన్చార్జ్ మధుసూదనరెడ్డికి పోలీసులు గురువారం నోటీసులు ఇచారు. గృహ నిర్బంధం చేశారు. ఎస్ఐ జి సురేష్ ఆయన ఇంటికి వెళ్లి నోటీసు ఇచ్చారు. అనంతరం హౌస్ అరెస్టు చేసినట్లు తెలిపారు. మండలంలోని పావులూరులోని ఆయన స్వగృహంలోనే ఉన్నారు. ఇంటి వద్ద ఇద్దరు పోలీసులను ఏర్పాటు చేశారు. తనకు ఎందుకు నోటీసులు ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. స్థానిక నాయకులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. వైసిపి మండల అధ్యక్షులు చిన్ని పూర్ణచంద్రరావు, కరి వాసుకూ నోటీసులు ఇచ్చారు.

అంబేద్కర్‌కు వినతి పత్రం అందజేస్తున్న అశోక్ బాబు

వైసిపి పర్చూరు ఇన్చార్జి గాదె మధుసూదనరెడ్డి

కలెక్టరేట్ వద్ద బీసీ నాయకులు

బీసీల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం

ప్రజాశక్తి - బాపట్ల

ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. దళిత, బహుజనుల ఐక్యతను విచ్ఛిన్నం చేయటమే కూటమి ప్రభుత్వ అజెండాగా పనిచేస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఉన్న శ్రద్ధ కూటమి ప్రభుత్వానికి ఎస్సీల సంక్షేమంపై లేదన్నారు. ప్రమోషన్లలో వర్గీకరణ అమలు చేసేందుకు ఉత్సాహం చూపుతున్న చంద్రబాబు అండ్ కో రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సి యువతకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్య ధోరణితో ఉందని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వేలాది ఎస్సీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఎస్సీలకు స్మశాన స్థలాలు కేటాయించడం లేదన్నారు. ఎస్సీ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే అర్జీదారుల వయస్సు కేవలం 50కి పరిమితం చేసిందన్నారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పెన్షన్ ఊసే ఎత్తడం లేదన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు జయరాం, దానియల్ పాల్గొన్నారు.

స్థలాలకు మార్కింగ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ప్రజాశక్తి - బాపట్ల

సూర్యలంకలో ఇల్లు తొలగించిన బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్డిఓ పి గ్లోరియా తెలిపారు. ఇల్లు కోల్పోయిన బాధితులకు స్థల సేకరణ మార్కింగ్ పనులు సూర్యలంకలో ఆమె గురువారం పరిశీలించారు. స్వదేశీ దర్శన్ ద్వారా రూ100 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనుల్లో భాగంగా సూర్యలంకలో ఆక్రమణలు తొలగించిన బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో డిపిఒ కెఎల్ ప్రభాకరరావు, ఎంపిడిఓ బి బాబురావు, తహశీల్దారు సలీమా పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - పర్చూరు

సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని నాబార్డ్ డీడీఎం రవికుమార్ అన్నారు. మండలంలోని నూతలపాడు పిఎసిఎస్ నందు ప్రకాశం జిల్లా కేంద్ర సహకార కేంద్ర బ్యాంకు, నాబార్డ్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై గురువారం అవగాహన కల్పించారు. రైతులకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. బ్యాంకుల్లో రైతులకు లభించే అరుణ సదుపాయాల వివరించారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని కోరారు. బ్యాంకు ఇస్తున్న రుణాల వివరంగా అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏ రుణాలు తీసుకున్నారు, ఏ పంటలు వేశారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. నూతలపాడు పిఎసిఎస్ బ్యాంకును సందర్శించారు.

మాట్లాడుతున్న నాబార్డు డిడిఎం రవికుమార్

అనంతరం పర్చూరు పిఎసిఎస్ బ్యాంకు ఆధ్వర్యంలో సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ విన్నకోట సతీష్, పర్చూరు పిడిసిసి బ్యాంక్ మేనేజర్ కె యశ్వశ్వరరావు, సూపర్వైజర్ శ్రీనివాసరావు, పిఎసిఎస్ సీఈఒ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

శుక్రవారం 12 డిసెంబర్ 2025

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ మోహనరావు

ఆంగ్లభాష ప్రాముఖ్యతపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో ఇంగ్లీష్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో వినుకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లోని ఇంగ్లీష్ విభాగంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా 'టైం ట్రావెల్ విత్ టెన్సెస్' అనే అంశంపై గురువారం అతిధి అధ్యాపక ఉపన్యాసం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వేల్పుల మోహనరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో ఉద్యోగ కల్పనలో ఆంగ్ల భాష ప్రాధాన్యత తెలిపారు. కళాశాల ఐ క్యూ ఎసి కో ఆర్డినేటర్ ఎం సత్యనారాయణ, గెస్ట్ లెక్చరర్ డాక్టర్ ఎ నగేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఆంగ్ల భాషను ఒక క్రమ పద్ధతిలో ఉపయోగించడానికి గ్రామర్ ప్రాముఖ్యత, వాక్య నిర్మాణంలో టెన్సెస్ ఉపయోగాల గురించి వివరించారు. తదనంతరం కళాశాల ఆహ్వానాన్ని మన్నించి గెస్ట్ లెక్చర్ ఇవ్వటానికి వచ్చిన డాక్టర్ ఎ నగేష్ కుమార్, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ డాక్టర్ ఎన్ షర్మిలరాణిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యపకులు డాక్టర్ వేటి ప్రసాద్, డి గంగయ్య, జెకెసి మెంటార్ వి రమేష్, డిపార్ట్మెంట్ ఇంచార్జ్ డాక్టర్ ఎం షర్మిలారాణి పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా చెట్లు తొలగింపు

ప్రజాశక్తి - అద్దంకి

విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో మంత్రి ఆదేశాలతో మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన చిల్ల చెట్లను తొలగించే పనులు గురువారం చేపట్టారు. పట్టణంలోని బట్టి బడి నుంచి వేలమూరిపాడుకు వెళ్లే రోడ్లు చిల్ల చెట్లతో మూసుకుపోయింది. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వెళ్లాలంటే ఈ రోడ్డు ద్వారానే రావాల్సి ఉంది. వీటితో పాటు వేలమూరిపాడు, నర్రావారిపాలెంకు చెందిన రైతులు పొలాలకు వెళ్లి పనులు చూసుకుని ఇంటికి రావాల్సి ఉన్న క్రమంలో చిల్ల చెట్లు అనేక సమస్యలను సృష్టించడంతో సంబంధిత రైతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించి మంత్రి చిల్లర చెట్లను తొలగించే పనులు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులు, రైతుల కొంతమేర పరిష్కరించినట్లు అధికారులు తెలిపారు.

సతీష్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

మాజీ ఎమ్మెల్సీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల

శాసన మండలి మాజీ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ జన్మదిన వేడుకలు పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో సర్వమత ప్రార్ధనలు చేశారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేకను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో అంబేద్కర్ విగ్రహం సెంటర్, నరాలశెట్టివారి పాలెం, నల్లమోతు వారి పాలెం, యాజలి గ్రామాల్లో అభిమానులు ఏర్పాటు చేసిన కేకులను కట్ చేశారు. ఆయా గ్రామాలకు చెందిన ఆయన అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి - సంతమాగులూరు

అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి బాజీ మసూద్ తెలిపారు. మండలంలోని కొమ్మాలపాడులో రూ.40 లక్షలతో నిర్మించే సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌కు గ్రామ ప్రజలు ధన్యవా దాలు తెలిపారు. టిడిపి అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి, సన్నెబోయిన గురు యాదవ్, కాలేషా గారి బుజ్జి, చెన్నుపల్లి నాగూర్, మన్నెపల్లి ఖాదర్ మస్తాన్, చెన్నుపల్లి ఖాదర్ మస్తాన్ పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలుంటే చెప్పండి

శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగేశన నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా పట్టణాన్ని విస్తరించడంలో భాగంగా తయారు చేసిన మాస్టర్ ప్లాన్‌లో అవసరమైన మార్పులు చేర్పులపై ప్రజలు అర్జీలు అందజేయాలని శాసన సభ్యులు వేగేసేన నరేంద్ర వర్మ కోరారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో పట్టణ మాస్టర్ ప్లాన్‌పై పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 20 ఏళ్లకు ఏ విధంగా మాస్టర్ ప్లాన్ ఎలా తయారు చేయాలనే అంశంపై చర్చించారు. కమర్షియల్ జోన్, ఏ రోడ్డు ఎంత వెడల్పు ఉండాలనే అంశంపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాబోయే నాలుగైదు రోజుల్లో తెలుపాలని కోరారు. మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచిన రహదారులు ఏ రోడ్డు ఎంత వెడల్పు ఉండాలనే విధంగా ప్రజలు లిఖితపూర్వకంగా సూచనలు ఉంటే చేయాలని కోరారు. కొన్ని ప్రాంతాలు పారిశ్రామిక జోన్‌లుగా ఉన్నాయో అవి కమర్షియల్ జోన్‌కు మార్చటానికి ప్రతి పాదనలు తయారు చేసినట్లు తెలిపారు. రాబోయే కాలంలో పట్టణ ప్రణాళిక ద్వారా పట్టణాన్ని తీర్చిదిద్దడం జరుగు తుందని అన్నారు. పట్టణంలోని శిఖరం వారివీధి విస్తరణకు సంబంధించి మాస్టర్ ప్లాన్‌లో పొందు పర్చకపోవడం పట్ల పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాలు అర్జీల రూపంలో ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సెలగల రాజశేఖర్ బాబు, ఆర్‌డిడి టిపి మధుబాబు, కమిషనర్ జి రఘునాధరెడ్డి, డిఇ కృష్ణారెడ్డి, సిపిఎం నాయకులు శరత్, బీఎస్పీ నాయకులు గుదె రాజారావు, నల్లమో తు వారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, పలువురు లైసెన్స్ సర్వేయర్లు, అధికారులు పాల్గొన్నారు.

జీవనోపాధి పెంపుపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి - పర్చూరు

మహిళలు తమ జీవనోపాధి పెంపుపై అవగాహన కలిగి ఉండాలని డిఆర్‌డిఎ ఇన్చార్జ్ పిడి ఉసురుపాటి సుబ్బారావు తెలిపారు. ఆదర్శ మండలం, గ్రామాల నిర్మాణంపై గ్రామ ఎగ్జిక్యూటివ్ సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వం మహిళల పట్ల సమాజంలో గుర్తింపు, గౌరవం ఉండేది కాదని, చిన్నతనంలో వివాహాలు చేయడం, ఆడపిల్లలను చదివించకుండా ఉండడం వంటివి జరిగేవని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ధైర్యంగా విద్య, ఆర్థిక, సామాజిక పరంగా ఎంతో అభివృద్ధి సాధించారని అన్నారు. పురుషుల తోపాటు సమానంగా చదువుకొని అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉంటున్నారని తెలపారు. శిక్షణలో భాగంగా ఎపిఎం రామకృష్ణ సమాఖ్య విధి విధానాలు, ప్రస్తుత స్థితి, రాబోయే రోజుల్లో ఎలా ఉండాలనే విషయాలపై గ్రూపులు, చార్టుల ద్వారా ఆయా అంశాలపై వివరించారు. కార్యక్రమంలో ఐబీ ఎపిఎం ఎం రమేష్ బాబు, డిపిఎం ప్రమీల, సీసీలు యు విజయ్ కుమార్, ఎం శ్రీనివాసమూర్తి, జెడ్ నరసింహారావు, అకౌంటెంట్ ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

తారురోడ్డు నాణ్యత నమూనాల సేకరణ

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని పావులూరు, నాగండ్ల నూతన తారు రోడ్డు నిర్మాణాన్ని ఒంగోలు నాణ్యత ప్రమాణాల తనిఖీ అధికారి, పంచాయితీ రాజ్ డిఇ ఎంవి శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. నూతన రోడ్డులో నియమ నిబంధనలకు అనుగుణంగా కిలోమీటర్లకు రెండు చోట్ల చొప్పున తనిఖీ యంత్రంతో ప్రతిచోట 3 అంగుళాలకు తగ్గకుండా నమూనలు సేకరించారు. చిన్నగంజాం మండలంలోని కడవకుదురు రోడ్డు నుంచి చింతగుంపుల గ్రామం రోడ్డు కూడా పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. రూ.3కోట్లతో నిర్మించిన నాగండ్ల, పావులూరు రోడ్డు కూడా నమూనాలు సేకరించారు. తనిఖీ బృందంలో చీరాలకు చెందిన పిఆర్ జెఈ సిహెచ్ వీరారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు ఉన్నారు. నాగండ్ల, పావులూరు రోడ్డు బరువైన తిప్పర్లు గ్రావెల్‌తో నిత్యం తిరుగుతూ ఉంటాయి. కావున అందుకు అనుగుణంగా పటిష్టంగానే రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తనిఖీ బృందం తెలిపారు. స్నేహ కన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించిన నిర్మాణపు కాంట్రాక్టర్ వెంకటేశ్వర్లు వెంట ఉన్నారు.

సచివాలయ రికార్డులు తనిఖీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు తప్పనిసరిగా బయోమెట్రిక్ వెయ్యాలని జిఎస్‌డబ్ల్యూఎస్ డిఎంపిడిఓ జి స్వరూపారాణి అన్నారు. మండలంలోని పలు సచివాలయాలలో ఆమె రికార్డులు, సిబ్బంది పనితీరు గురువారం తనిఖీ చేశారు. భీమవరం, పావులూరులోని సచివాలయం 1, 2, నాగండ్ల సచివాలయాలు తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందికి ఆమె సూచనలు చేశారు. సచివాలయానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా ఉద్యోగులు ఉదయం 10లోపు, విధుల నుంచి వెళ్లేటప్పుడు సాయంత్రం 5గంటలకు బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలని సూచించారు. రెండు పూటల్లో ఒక పూట బయోమెట్రిక్ హాజరు లేకపోయినా విధినిర్వహణలో ఒక పూట నిర్వహించినట్లుగా పరిగణించనున్నట్లు తెలిపారు. ఒక పూట గైర్ హాజరు లెక్కలోకి వస్తుందని అన్నారు. ఈకెవైసీ విషయంలో వివరాలు సక్రమంగా ఉండాలని తెలిపారు. ఎంవిఓ కూడా తప్పనిసరిగా చేయాలని అన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ కూడా సిబ్బందికి సూచనలు చేశారు. భీమవరం, పావులూరు నాగండ్ల సచివాలయాల కార్యదర్శులు మాధవి, సీతారామయ్య, డిజిటల్ అసిస్టెంట్లు, గ్రామ పోలీసులు, గ్రామ సర్వేయర్లు ఉన్నారు.

పశువైద్య శిబిరాలు సద్వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ వేణు గోపాల్, విజయవాడ పశుసంవర్ధక శాఖ జెడి (ఎహెచ్) డాక్టర్ టివి సుధాకర్ సూచించారు. మండలంలోని ప్రజ్ఞం గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని పశు సంవర్ధక శాఖ రేపల్లె ఎడి బెల్లంకొండ నాంచారయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పోషకులు పెయ్యి దూడల వీర్యంతో గేదెలను కట్టించుకోవాలని సూచించారు. పశు పోషకులు సుబాబుల్ ఆకులను ప్రోటీన్ ప్రత్యామంగా ఉపయోగించుకోవాలని చెప్పారు. దూడల పోషణలో మెలుకువలు పాటించాలని అన్నారు. శిబిరంలో పశు వైద్యులు డాక్టర్ షేక్ కరిముల్లా, డాక్టర్ రంజిత్, డాక్టర్ ఎం హేమప్రియ పశువులకు వైద్య సేవలు అందించారు. శ్రీ సత్య సాయి సేవా సమితి నుండి విశ్రాంత పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పున్నయ్య శాస్త్రి అవసరమైన మందులు ఉచితంగా సమకూర్చారు.

వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ రుక్మిణమ్మ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని బైట మంజులూరులో వాటర్ ట్యాంకు నిర్మాణానికి సర్పంచి చక్రవరం రుక్మిణమ్మ, తిరుమలరాజు గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో రక్షిత మంచినీటి పథకం అమల్లో లేకపోవడంతో ఇప్పటివరకు వాటర్ ప్లాంట్ దగ్గర మంచినీరు గ్రామ ప్రజలు కొనుక్కుంటున్నారు. గతంలో ముప్పవరంలో ట్యాంక్ నిర్మించి ముప్పవరం తోపాటు కొండమూరు, బైట మంజులూరు, భగవాన్ రాజుపాలెం గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు పథకాన్ని రూపొందించారు. అయితే ఆ పథకం అమలు కాకపోవడంతో ఈ గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ఏర్పడలేదు. ప్రస్తుతం సర్పంచ్ కృషితో రక్షిత మంచినీటి పథకానికి నిధులు మంజూరు చేశారు. నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రజలకు వీలైనంత త్వరలో మంచినీరు ఇవ్వాలనేదే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో చక్రవరం తిరుమలరాజు, ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ వంశీకృష్ణ, మాజీ సర్పంచ్ శివరాజు, తోక చిచ్చు అచ్చిరాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసరాజు, రాధాకృష్ణంరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎస్ఎంఇ ఉద్యోగి పి అన్వేష్

స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల్లో ఎంట్రపెన్యూర్ షిప్ స్కిల్ డెవలప్మెంట్ వర్క్ షాపు గురువారం ప్రారంభించారు. ఎంబిఎ విద్యార్థులకు 21రోజుల వర్క్ షాపు గునిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఎపి ఎంఎస్ఎంఇ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ సహకారంతో తమ కాలేజీ ఎంబిఎ విద్యార్థులకు ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్ షాపును మిషన్‌తో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు తెలిపారు. ఎపి ఎంఎస్ఎంఇ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ నుండి పి అన్వేష్ విద్యార్థులకు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఒడి డాక్టర్ ఆర్ ఇమ్మానుయేల్ తెలిపారు. కార్యక్రమంలో ఎంబిఎ అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అద్దంకి ఎఒ కె వెంకటకృష్ణ

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - అద్దంకి

అగ్నాస్త్రంతో పురుగు నివారణ చేసుకోవచ్చని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని గోవాడలో నిర్వహించిన పొలం బడి సందర్భంగా ఆయన మాట్లాడారు. 100 లీటర్ల గోమూత్రంలో వేప, గానుగ, జిల్లేడు, పొగాకు ఆకులు, పచ్చి మిరపకాయలు 5 కేజీలు, చిన్నుల్లి 2కేజీలు కలిపి బాగా మరిగించి 48 గంటలు ఆరబెట్టిన తరువాత వడ పోసుకొని పంటపై పిచికారీ చేసుకున్నట్లయితే పెద్ద పురుగులు, అన్ని రకాల పురుగులు చనిపోతా యని తెలిపారు. వరి పంటకు పురుగు, తెగుళ్ల, సూక్ష్మ పోషకాల లోపాలున్న, వాటి నివారణ చర్యలు కలిగిన పుస్తకాలు రైతులకు అందించారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు శ్రీలక్ష్మి, ఎఇఒ కోటేశ్వరరావు, రేణుక, రైతులు పుట్టా సాంబశివరావు, నరిశెట్టి రమేష్ బాబు, మాకినేని ఏడుకొండలు, నరిశెట్టి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడికి
పదేళ్ల జైలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం చేసిన నిందితుడికి పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఆ వివరాలను ఎస్పీ హర్షవర్ధన్‌రాజు మీడియాకు వెల్లడించారు.

ఒంగోలు వెంకటేశ్వర కాలనీకి చెందిన నాగినేని నారాయణ (42) తేదీ.20.03.2021 సాయంత్రం సమయంలో ఒంగోలులో తన ఇంటిలో నిద్రిస్తున్న 32 ఏళ్ల మతిస్థిమితంలేని మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి బంధువులు ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు అప్పటి మహిళా పోలీస్ స్టేషన్ సీఐలు సత్యకైలాష్‌నాథ్, అల్తాఫ్ హుస్సేన్ కేసు నమోదు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.వి. రామేశ్వర రెడ్డి ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో పోలీసులు ప్రత్యేక మానిటరింగ్ టీం ద్వారా సమర్ధవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్ష్యాధారాలు నిందితుడిపై పలు సెక్షన్ల కింద నేర నిరూపణ చెయ్యడంతో గురువారం నాడు ఒంగోలులోని ఒంగోలు రెండో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి పందిరి లలిత నిందితుడికి పది సంవత్సరాలు జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించారు.

ముద్దాయికి శిక్ష పడటంలో కషిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్ట్ లైజన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ధాన్యం సేకరణకు అవసరమైన చర్యలు

సిఎస్‌కు వివరించిన కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో వరి ధాన్య సేకరణ అవసర మైన అన్ని రకాల చర్యలు తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌కు కలెక్టర్ పి.రాజాబాబు వివరించారు. గురువారం అమరావతి సచివాల యం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రభుత్వ పథకాలపై ప్రజల సంతప్తి, పెన్షన్లు పంపిణీ, దీపం పథకం, నిత్యావసర సరుకుల పంపిణీ, పారిశుధ్యం ధాన్యసేకరణ వంటి అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు సులభతరం గా అందించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో పెన్షన్లను నూరుశాతం పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో పారిశుధ్య కార్మికులు వారంలో రెండు రోజులు ఇంటి నుండి చెత్త సేకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామీణప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలపై దష్టి పెట్టాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు. రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రజలకు సులభతరంగా సేవలు అందించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో ధాన్య సేకరణకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రకాశం జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో వరి ధాన్య సేకరణ అవసర మైన అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు సిఎస్‌కు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్.పద్మశ్రీ, జిల్లా మేనేజర్ జి.వరలక్ష్మి, సిపిఓ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే
పిడతల రామభూపాల్‌రెడ్డి కన్నుమూత

నేడు అనుమలవీడులో అంత్యక్రియలు

ప్రజాశక్తి-రాచర్ల

గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రామభూపాల్‌రెడ్డి(89) వయసు రీత్యా కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. పిడతల రామ భూపాల్‌రెడ్డి రాచర్ల మండలం అనుములవీడు గ్రామంలో 1937 ఏప్రిల్ 15న ఉన్నత రైతు కుటుంబంలో పిడతల వెలుగొండారెడ్డి, లక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. మాజీ ఎమ్మెల్యే పిడతల రంగారెడ్డి, రామభూపాల్‌రెడ్డి అక్కా చెల్లెళ్ల కుమారులు. రామభూపాల్‌రెడ్డి ప్రాథమిక విద్య అనుమలవీడులో, మార్కాపురంలో పియుసి విద్య కొనసాగింది. అన్నా పిడతల రంగారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ 1987 నుంచి 1992 వరకు రాచర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా, 1994 నుంచి 1999 వరకు గిద్దలూరు

రామభూపాల్‌రెడ్డి (ఫైల్)

శాసనసభ్యులుగా కొనసాగారు. 2001లో రైతు సమాఖ్యను స్థాపించి అధ్యక్షులుగా కొనసాగారు. రాచర్ల ఎంపీపీ కంటే ముందు అనేక సహకార సంఘాల్లో అధ్యక్ష పదవుల్లో కొనసాగారు. మంచి రాజకీయవేత్తగా పేరుపొందారు. ఆయనకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు సంతానం. ముగ్గురు కూతుళ్ల రాజకీయ కుటుంబాల్లో ఉన్నారు. కుమారుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఎంబీఏ పూర్తి చేసి 2017లో రాజకీయ ఆరంగ్రేటం చేసి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కొనసాగుతున్నారు. రామభూపాల్ రెడ్డి వ్యవసాయ అభివృద్ధికి పాటుపడ్డాడు. ముఖ్యమంత్రులు ఎన్టీ రామారావు, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలతో మంచి సన్నిహిత సంబంధాలు కొనసాగించారు. ప్రజల సందర్శనార్థం రామభూపాల్‌రెడ్డి పార్థివదేహాన్ని గిద్దలూరులోని ఆయన స్వగృహంలో ఉంచారు. శుక్రవారం నాడు అనుమలవీడులో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుమారుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రామభూపాల్ రెడ్డి పార్థివ దేహాన్ని అనేకమంది ప్రజాప్రతినిధులు, ప్రజలు సందర్శించి.. ఆయనకు నివాళు లర్పించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో రూ.5 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ గురువారం శంకుస్థాపన చేశారు. తొలుత ఒంగోలు నగరంలోని 19వ డివిజన్ భాగ్యనగర్ 4వ లైన్ వద్ద నుండి పొగాకు కార్యాలయం వరకు రూ.1.50 కోట్లతో కొత్త నిర్మించునున్న సిసి డ్రైనేజీ కాలువకు శంకుస్థాపన చేశారు. 32వ డివిజన్ లోని రాజీవ్ నగర్ తేజస్విని అపార్ట్‌మెంట్ వద్ద 1.15 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డు, సిసి డ్రైనేజ్‌కు శంకుస్థాపన చేశారు. 9వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ అడ్డరోడ్డులో రూ.2.35 కోట్లతో నిర్మించునున్న సిసి రోడ్డు, డ్రైనేజీకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు నగరంలో త్వరలో ప్రతి రోడ్డునూ నిర్మించి సుందరీకకరణ

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

చేపట్టడతామన్నారు. ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రహదారుల విస్తరణతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఇందుకు ప్రజలకు సహకరించాలని ఎమ్మెల్యే దామచర్ల కోరారు. కార్యక్రమంలో ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్‌బాబు, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్, పల్లపోతు వెంకటేశ్వర్లు, నిడిపినేని భాస్కర్, టిడిపి నాయకులు, కార్పొరేషన్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. బాపట్ల పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ఆయన కలియతిరిగారు. ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం పాత బస్సు స్టాప్ కూడలికి ఆయన చేరుకుని పరిశీలించారు. ప్రయాణికులకు తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు లేకపోవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ నిర్మాణం జరిగి కొన్నేళ్లు గడుస్తున్నప్పటికీ సౌకర్యాలు లేని బస్సు స్టాప్ వద్ద ప్రయాణికులు అధికంగా ఉండడంపై ఆరా తీశారు. అని సౌకర్యాలతో ఉన్న బస్టాండ్‌ను ప్రయాణికులు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఎల్లప్పుడూ పరిశుభ్రంగానే ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల బస్టాండ్‌లో ఏడు ఫ్లాట్‌ఫామ్‌లు ఉండగా, ప్రతిరోజు 100కు పైగా బస్సులు వస్తాయని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వీరభద్రరావు కలెక్టర్ దష్టికి తెచ్చారు. మరుగుదొడ్లలోకి వెళ్లి పరిశుభ్రతను పరిశీలించారు. తక్షణమే పారిశుద్ధ్య కార్మికులను నియమించుకోవాలని చెప్పారు. ప్రయాణికులకు తప్పనిసరిగా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ బస్సులు లోపలికి వెళ్లే మార్గం, వెలుపలకు వచ్చు మార్గాలను పరిశీలించారు. పార్కింగ్ స్థలం, అద్దెకు ఇచ్చిన వాణిజ్య సముదాయాన్ని ఆయన పరిశీలించారు. వాటి ద్వారా అద్దెలు క్రమంగా వస్తున్నాయా లేదా అని ఆరా తీశారు. డిపో మేనేజర్ కార్యాలయాన్ని, డ్రైవర్లు స్టాఫ్ రెస్ట్ రూమ్ లను పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడారు. అనంతరం బస్సు స్టాప్ కూడలికి చేరుకున్నారు. అక్కడ వసతి సౌకర్యాలు పరిశీలించారు. నీటి ట్యాప్ కనెక్షన్లు ఉన్నప్పటికీ తాగునీరు రాకపోవడంతో యుద్ధ ప్రాతిపదికన తాగు నీటి సౌకర్యం కొరకు ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బస్సు స్టాప్ ను ఆధునికరించాలని, ప్రయాణికులు వేచి ఉండడానికి మంచి కుర్చీలు సౌకర్యంగా ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, తహసిల్దార్ షాలీమా తదితరులు ఉన్నారు.

స్వర్ణాంధ్ర ప్రగతి సూచికలు అభివృద్ధి దిశగా ఉండాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వర్ణాంధ్ర ప్రగతి సూచికలు అభివృద్ధి దిశగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర ప్రగతి సూచికలపై వివిధ శాఖల అధికారులతో గురువారం ఆయన కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా ప్రగతి దిశగా పయనించాలని కలెక్టర్ సూచించారు. ఇంజినీరింగ్ శాఖలకు అభివృద్ధి ఆధారంగా ప్రభుత్వం ర్యాంకులను ఇస్తుందన్నారు. నాలుగు గ్రేడ్ లలోనూ అభివద్ధి కనిపించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ప్రతి కుటుంబానికి స్థిరమైన గృహం ఉండడం గృహ నిర్మాణశాఖ అధికారులకు లక్ష్యంగా ఉందన్నారు. అదే మాదిరిగా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం, పైప్ లైన్లు వేయడం ఇందులో భాగమేనన్నారు. గహ వినియోగానికి విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉందన్నారు. ప్రజలకు సుఖమయ ప్రయాణం సాగేలా మంచి రహదారులను అభివద్ధి చేయాలన్నారు. గుంతలు రహిత రహదారులు ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునే అవకాశాలు కల్పించాలన్నారు. మునిసిపాలిటీలలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పద్ధతి ప్రకారం చెత్త తొలగింపు జరగాలి, చెత్త నుంచి సంపద సష్టించాలన్నదే ప్రగతి సూచికలకు ప్రాముఖ్యమన్నారు. గ్రానైట్ ఉత్పత్తి మరింత పెరిగితే ఆదాయ వనరులు మెరుగుపడతాయన్నారు. జిల్లాలో చేపట్టే అభివద్ధి కార్యక్రమాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. స్వర్ణాంధ్ర ప్రగతి సూచికలపై ప్రతినెల మూడో తేదీలోగా జిల్లాలోని అధికారులు స్వర్ణాంధ్ర పోర్టల్‌లో వివరాలను పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేంరాజు, విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, గహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వర రావు, మైనింగ్ శాఖ డిడి రామచంద్ర, ఆర్అండ్‌బి డిఈ అరుణ కుమారి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డివిజన్, మండల స్థాయి ఇంజనీర్లు పాల్గొన్నారు.

వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

మెరుగైన వైద్యం అందించేలా కృషి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ జిల్లాస్థాయి కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది. ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రజలకు సక్రమంగా అందించాలని కలెక్టర్ చెప్పారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డులు అందించాలన్నారు. పిఎంజిఎవై కార్డులను లబ్ధిదారులైన ఆయా కుటుంబాలకు అందించాలన్నారు. ప్రధానమంత్రి ఆరోగ్య కార్డుల ఈకేవైసీ జిల్లాలో 9,600 పెండింగ్ లో ఉన్నాయన్నారు. లబ్ధిదారుల ఈకేవైసీ తప్పనిసరిగా చేపట్టాలన్నారు. వైద్యశాలల్లో ఔషధాల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఔషధాల కొరకు ముందస్తు ఇండెంట్ పంపాలని సూచించారు. జిల్లాకు సరిపడా మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతం కావడంతో మొక్కలు, చెట్లు అధికంగా ఉన్నందున పాముకాటుకు గురైన వారికి తక్షణమే వైద్యం అందించేందుకు ఔషధాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి వైద్యశాలలో సంబంధిత ఔషధాలు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజల ప్రాణాలకు ఎలాంటి హాని జరగకుండా వైద్యాధికారులు మంచి వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందించాలన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించేలా మీ సేవలు విస్తతం కావాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపీ వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ పద్మావతి, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ డాక్టర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.